## రహస్యంగా చైనా మాంజా విక్రయాలు

**- పట్టుబడుతున్న వ్యాపారులు... ఆగని చైనీస్ జోరు**



ఇటీవల పోలీసులు స్వాధీనం చేసుకున్న చైనా మాంజా బాబిన్లు

**చాంద్రాయణగుట్ట, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** పాతబస్తీలో నిషేధిత చైనీస్ మాంజా విక్రయాలు చాప కింద నీరులా జరుగుతున్నాయి. చడీ చప్పుడు కాకుండా రాత్రివేళ అవసరమైన వారికి చేర వేస్తున్నారు. బాగా తెలిసిన వారు, నమ్మకస్తులతో విక్రయాలు సాగిస్తున్నారు. సంక్రాంతి పండుగ సమీపి స్తున్న కొద్ది ప్రాణంతక చైనా మాంజకు డిమాండ్ పెరిగింది. సాధారణ మాం జాతో పోలిస్తే చైనా మాంజా ధృడంగా ఉండి, ఎదుటి వారి గాలి పటాలను తేలికగా కట్ చేస్తున్నాయి. ఈ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని కొందరు చైనీస్ మాంజను ప్రత్యేకంగా విక్రయిస్తున్నారు. చైనీస్ మాంజా కట్టడి కోసం పోలీసులు గాలి పటాల దుకాణాలలో అకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. చైనా మాంజా విక్రయిస్తే జైలుకు వెళతారని హెచ్చరిస్తున్నారు. అయినా రహ స్య ప్రాంతాలలో చైనా మాంజా బాబిన్లను దాచి నమ్మకస్తుల ద్వారా వ్యా పారం నిర్వహిస్తున్నారు. ప్రాణాలకు హనీ చేసే చైనా మాంజాను విక్రయిం చరాదని తెలిసీ డబ్బు కోసం కక్కుర్తి పడుతున్నారు. ఛత్రినాక పోలీసు లు ఈనెల 29వ తేదీన ఉప్పుగూడ అశోక్‌నగర్ నివాసి, రాపిడో డ్రైవర్ కందాడి ఉదయ్ కిరణ్ (32) నుండి 18 బాబిన్లు, ఛత్రినాక శివగంగానగర్ నివాసి, ప్రైవేటు ఉద్యోగి పిట్టల సుమిత్ (18) నుండి ఆరు బాబిన్ల చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నారు. అయినా రహస్య విక్రయాలు ఆగటం లేదు. మరోవైపు చైనా మాంజాతో గాలిపటాలను ఎగురవేసే సమయంలో అవి రోడ్డుపై నడుచుకుంటూ, వాహనాలపై వెళ్ళే వారి మెడకు చుట్టుకుంటున్నాయి. కీసీర, ఉప్పల్, శంషీర్‌గంజ్ ఇలా రోజుకో చోట చైనా మాంజ బాధితులు ఆసుపత్రుల పాలవుతున్నారు. చెట్లపై ఎగిరే పక్షుల కాళ్ళకు చుట్టుకొని చైనా మాంజాకు బలియవుతున్నాయి. నగరంలోకి దొంగ చాటుగా దిగుమతి చేసు కుంటున్న చైనా మాంజాను పూర్తిగా కట్టడి చేస్తే తప్పా చైనాకు ముకుతాడు వేసే పరిస్థితి కనిపించటం లేదు



# హైదరాబాద్ వార్త

# పారిశుధ్యం ప్రతి ఒక్కరి బాధ్యత..

**-ఆరోగ్యనగరానికి ప్రజల సహకారం అవసరం**
**-స్వచ్ఛసర్వేక్షన్‌లో నగరానికి 6వ ర్యాంక్**
**-గత 9నెలల్లో 1,512కోట్ల ఆస్తిపన్ను వసూలు**
**-విలీన మున్సిపాలిటీలు కలిపి 3వేలు కోట్ల టార్గెట్**
**-రూ.2,806 కోట్లతో రోడ్లు, ఫ్లైఓవర్లు, బ్రిడ్జిల నిర్మాణం**
**-ఫుడ్‌సేఫ్టీ, ప్రజారోగ్యంపై మరింత శ్రద్ధ**
**-జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్**




సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అడిషనల్ కమిషనర్ రఘుప్రసాద్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** పారిశుద్ధ్య నిర్వాహణ ప్రతిఒక్కరి బాధ్యత అని హైదరాబాద్ ఆరోగ్యనగరంగా ఉండాలంటే ప్రజల సహకారం తప్పనిసరి అని జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. ఈమేరకు బుధవారం జిహెచ్‌ఎంసి ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2025 సంవత్సరంలో జిహెచ్‌ఎంసి పారిశుద్ధం, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం, మౌలిక వసతులు, పర్యావరణ పరిరక్షణ రంగాల్లో కీలక విజయాలు సాధించిందని తెలిపారు. స్వచ్ఛతే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం, జీహెచ్‌ఎంసీ చేపట్టిన చర్యల వల్ల స్వచ్ఛ సర్వేక్షణ-2025లో దేశవ్యాప్తంగా 6వ ర్యాంకు, స్టార్ గార్బేజ్ ఫ్రీ సిటీ గుర్తింపు, వాటర్ ప్లస్, ఓడీఎఫ్ రీ-సర్టిఫికేషన్తో పాటు ప్రామిసింగ్ స్వచ్ఛ శహర్-తెలంగాణ అవార్డు హైదరాబాద్‌కు దక్కిందని పేర్కొన్నారు. 2025లో డెంగ్యూ కేసులు 2024తో పోలిస్తే 30 శాతం తగ్గి 2,806 నుంచి 1,977కు చేరాయని తెలిపారు. ఆహార భద్రత చర్యల్లో భాగంగా వేలాది తనిఖీలు నిర్వహించి, నిబంధనల ఉల్లంఘనపై జరిమానాలు విధించినట్లు తెలిపారు. అలాగే ఇంజినీరింగ్ పనులు 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.2,706 కోట్ల వ్యయంతో 9,993పనులు చేపట్టామని, వీటిలో రూ.1,023 కోట్ల విలువైన 4,872 పనులు పూర్తయ్యాయని తెలిపారు. రహదారుల అభివృద్ధి, స్ట్రాటజిక్ నాలా డెవలప్ మెంట్, ఫ్లైఓవర్లు, రోడ్ ఓవర్ బ్రిడ్జల నిర్మాణంతో నగర మౌలిక వసతులు మరింత బలపడ్డాయని పేర్కొన్నారు. అలాగే డిజిటల్ గవర్నెన్స్, ఆదాయ వృద్ధిలో జిహెచ్‌ఎంసి దూసుకుపోతుందన్నారు. డ్రోన్ సర్వే ఆధారిత మ్యాపింగ్, ఆస్తి పన్ను సేవలను పూర్తిగా ఆన్‌లైన్‌లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. అలాగే పర్యావరణం - పట్టణ జీవ వైవిధ్యంవనమహోత్సవంలో 25 లక్షల మొక్కలు నాటడం, 40 కొత్త పార్కుల అభివృద్ధి, కేంద్ర డివైడర్లు, ఫ్లైఓవర్ల సుందరీకరణతో నగరానికి హరిత శోభ పెరిగిందని తెలిపారు. 27 పట్టణ స్థానిక సంస్థల విలీనంతో జీహెచ్ ఎంసీ పరిధి 300 వార్డులు, 60 సర్కిళ్లు, 12 జోన్లకు విస్తరించిందని పేర్కొంటూ, నగరాన్ని శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచాలంటే ప్రజల సహకారం తప్పనిసరి" అని కమిషనర్ పేర్కొన్నారు.

**ప్రాపర్టీ టాక్స్ టార్గెట్ 3వేలకోట్లు..**

జిహెచ్‌ఎంసీ ప్రధాన ఆర్థిక వనరుల్లో ఒకటైన ప్రాపర్టీ ట్యాక్స్ కలెక్షన్ ఈ సారి ఆశాజనకంగానే అవుతున్నట్లు కమిషనర్ వెల్లడించారు. ముఖ్యంగా చాలా కాలంగా ప్రాపర్టీ ట్యాక్స్ పెంచకుండానే ప్రతి ఏటా రూ. 150 కోట్ల నుంచి రూ. 200 కోట్ల వరకు ట్యాక్స్ కలెక్షన్‌ను పెంచుకుంటున్న జీహెచ్‌ఎంసీ ఆస్తుల వివరాలను పారదర్శకంగా సేకరించేందుకు గత సంవత్సరం జూలై మాసంలో ఆస్తులపై జియోగాఫికల్ ఇన్ఫర్మేషన్ సర్వే సర్వేను ప్రారంభించామని చెప్పారు. 14లక్షల జీఐఎస్ మ్యాపింగ్ చేస్తే లక్ష ప్రాపర్టీల నుంచి ఏలాంటి ఆస్తిపన్ను రావడంలేదని గుర్తించినట్లు చెప్పారు. దీంతోపాటు టీజీఎస్పీడీసీఎల్ డేటా ఆధారంగా వాణిజ్య కేటగిరిలో ఉన్న ఆస్తులను గుర్తించిన వాటికి సంబంధించిన ఆస్తిపన్నును సవరించినట్టు చెప్పారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు రూ.1512.54కోట్ల ఆస్తిపన్ను వసూలైందని, గతేడాదితో పోలిస్తే రూ.121 కోట్లు అద నంగా వసూలైందని కమిషనర్ వివరించారు. అయితే ఈ ఏడాదిలో టార్గెట్ రూ.3వేల కోట్లు వసూలు చేయాలని నిర్ణయించామని, విలీన 27 మున్సిపాలిటీల్లోని ప్రాంతాల నుంచి రూ.800 కోట్ల వరకు వసూలయ్యే అవకాశముందని పేర్కొన్నారు.

**పెరిగిన టౌన్ ప్లానింగ్ ఆదాయం..**

టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా 2024లో రూ.1114.24కోట్ల ఆదాయం వస్తే, 2025లో రూ.1272.36 కోట్ల ఆదాయం వచ్చింది. గతేడాది కంటే రూ.158.12కోట్ల ఆదాయం ఎక్కువగా వచ్చింది. 2024లో 11,855 బిల్డింగ్ పర్మిషన్స్, 2125 ఆక్యూపెన్సీ సర్టిఫికెట్ల జారీచేస్తే 2025లో 11,166 బిల్డింగ్ పర్మిషన్స్, 2401 ఆక్యూపెన్సీ సర్టిఫికెట్లు జారీచేశారు. దీంతోపాటు 2024లో 69హైరైజ్డ్ బిల్డింగ్, 2025లో 103 హైరైజ్డ్ బిల్డింగ్ పర్మిషన్లు జారీచేశారు.

**వ్యర్థాల నిర్వాహణలో ఆధునిక సదుపాయాలు..**

వ్యర్థాల నిర్వహణలో ఆధునిక సదుపాయాలు జవహర్‌నగర్‌లో 24 మెగావాట్ల ఆర్‌డిఎఫ్ ఆధారిత వేస్ట్ టుఎనర్జీ ప్లాంట్ (ఫేజ్-2), రోజుకు 1000 టన్నుల సామర్థం గల యూనిట్ ప్రారంభించినట్లు తెలిపారు. ఖైతలాపూర్‌లో 300 టన్నుల బయో-మెథనేషన్ ప్లాంట్, బయో-సీఎన్‌జీ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా నగర వ్యర్థాల ప్రాసెసింగ్ సామర్థం రోజుకు 10 వేల టన్నులకు చేరిందన్నారు. పారిశుద్ధ్య నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 10,752 చలాన్లు జారీ చేసి రూ.2.34 కోట్ల జరిమానా వసూలు చేసినట్లు తెలిపారు. పారిశుద్ధ్యానికి సంబంధించిన ఫిర్యాదుల్లో 99 శాతం పైగా పరిష్కారం జరిగిందన్నారు.

**మెగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్..**

పారిశుద్ధ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు నగరం అంతటా మెగా స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ చేపట్టామని, ప్రస్తుతం ఇది మూడో రోజుకు చేరిందని కమిషనర్ తెలిపారు. ఈ డ్రైవ్‌లో భారీ చెత్త, లెగసీ వ్యర్థాలు, నిరుపయోగ వాహనాల తొలగింపుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కోరుతూ, భారీ చెత్త లేదా నిరుపయోగ వాహనాల సమాచారం కోసం జీహెచ్‌ఎంసీ వాట్సాప్ నంబర్-81259 66586,కాల్ సెంటర్ 040-2111 1111,లేదా సంబంధిత వార్డు/సర్కిల్ ఫీల్డ్ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

## గతం ఓ జ్ఞాపకం... వర్తమానం వాస్తవం... భవిష్యత్ ఆశాజనకం



ఆదిగదిగో ఆశా కిరణం!
నేటితో 2025కు టాటా...
2026కు స్వాగతం
హైదరాబాద్‌లో బుధవారం సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై అరుదైన దృశ్యం దర్శనమిచ్చింది. 2025 సంవత్సరం ముగింపు వేళ, భారత రాజ్యాంగ రూపకర్త డా. బి.ఆర్ అంబేద్కర్ స్థూపం సాక్ష్యంగా ఓ వైపు సూర్యుడు అస్తమిస్తుండగా, మరోవైపు నూతన సంవత్సరం 2026 వేడుకల సంబురాలు అంబరాన్నంటాయి.




## పేదలు,చిరువ్యాపారులకు హైడ్రా భరోసా

**గాజులరామారంలో పేదల ఇళ్లను మినహాయించే కంచె**

**ప్రగతినగర్ చెరువు చిరువ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలం**



స్థానికులతో మాట్లాడుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబర్ 31,ప్రభాతవార్త:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారం విలేజ్ సర్వే నంబర్ 307 లోని ప్రభుత్వ భూమిలో ఇళ్ళు కట్టుకుని నివాసం ఉంటున్న వారికి హైడ్రా భరోసా ఇచ్చింది. ఇప్పటికే నివాసం ఉంటున్న పేదలను ఖాళీ చేయించమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. పేదల ఇళ్లను మినహాయించి మిగిలిన ప్రభుత్వ భూమిని కాపాడుతామన్నారు. వదంతులు నమ్మి ఆందోళన చెందవద్దని సూచించారు. సర్వే నంబరు 307లో నివాసం ఉంటున్న పేదలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో రంగనాథ్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడ నివాసం ఉంటున్న వారితో నేరుగా మాట్లాడారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పని లేదని భరోసా ఇచ్చారు. నగరంలో ఎక్కడ కూడా పేదల నివాసాలను హైడ్రా తొలగించదని ఎవరైనా హైడ్రా పేరు చెప్పి మోసాలకు పాల్పడితే నేరుగా హైడ్రా కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇదే సమయంలో అక్కడ కొత్తగా ఇళ్ల నిర్మాణాలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రత్యామ్నాయ స్థలం చూపించి తరలించండి..ప్రగతినగర్ (అంబీర్ చెరువు) చెరువు మధ్యలోంచి సాగే రహదారికి ఇరువైపులా ఉన్న చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలం చూపించాలని అధికారులను హైడ్రా కమిషనర్ ఆదేశించారు. అక్కడ వ్యాపారాలు సులభంగా సాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. హైడ్రా ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ప్రగతినగర్ చెరువును పరిరక్షించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. చెరువు పరిసరాల్లో చెత్త గుట్టలను ఇప్పటికే 150 లారీల వరకూ తరలించామని చెప్పారు. చేపలు, చికెన్, మాంసం వ్యర్థాలు చెరువులో కలుస్తుండడంతో పరిసరాలన్నీ దుర్గంధంగా మారుతున్నాయని స్థానికులు ఈ సందర్భంగా కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. చిరువ్యాపారులను ఇక్కడి నుంచి తరలించాలని పలువురు కోరారు. ప్రత్యామ్నాయ స్థలం చూపించి చిరు వ్యాపారులను అక్కడకు తరలించే ఏర్పాట్లు చేయాలని స్థానిక అధికారులను హైడ్రా కమిషనర్ ఆదేశించారు. కమిషనర్ వెంట హైడ్రా అదనపు డైరెక్టర్ వర్ల పాపయ్య, ఏసీపీ ఉమామహేశ్వర్, హైడ్రా, జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు ఉన్నారు.

# ఆనందహేల..మిన్నంటిన సంబరాలు

**-కొత్తపడాదికి స్వాగతం పలికిన నగరవాసులు**
**-పోలీసుల నిబంధనలు పట్టించుకోని జనం**
**-కిటకిటలాడిన మద్యం షాపులు**



న్యూయర్ సందర్భంగా వైన్స్ షాపు ముందు క్యూ కట్టిన జనం

**హైదరాబాద్,డిసెంబరు 31,ప్రభాతవార్త:** ఉత్సాహం ఉప్పొంగింది..ఉల్లాసం ఉరకలెత్తింది.. నూతన సంవత్సర వేడుకల్లో జోష్ జోరందుకుంది. 2026కి నగర జనం సాదర స్వాగతం పలికారు. బుధవారం అర్ధరాత్రి ఒంటిగంటవరకు వేడుకలతో నగరమంతా హోరెత్తిపోయింది. రాత్రి 12కావడంతోనే ఒక్కసారిగా యువతీయువకులు జాతీయ జెండాలతో రహదారులపైకి పరుగులు తీసారు. వినువీధుల్లో జాతీయ జెండాలు రెపరెపలాడుతుండగా కొత్తసంవత్సరానికి స్వాగతం పలికారు. ఆనందోత్సాహాలతో కేరింతలు కొట్టారు. నగరమంతటా యువజనోత్సాహం వెల్లివిరిసింది. అందంగా అలంకరించిన రంగు రంగుల విద్యుద్దీపాలు,బాణా సంచా వెలుగులు జిలుగులు నగరానికి కొత్తకాంతులను అద్దాయి. మరోవైపు అర్ధరాత్రి దాటిన తర్వాత కూడా రహదారులపై అనేక చోట్ల రద్దీనెలకొంది. ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, హైటెక్‌సిటీ, మాదాపూర్, తార్నాక , కూకట్‌పల్లి మియాపూర్, అమీర్‌పేట్, ప్రాంతాల్లో యువతీయువకులు రోడ్లపైకివచ్చి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. రంగులు చల్లుకున్నారు. నగరంలోని అన్ని హోటళ్లు, పబ్బులు, క్లబ్బులు,బార్‌అండ్ రెస్టారెంట్‌లు సంగీత నృత్యోత్సవాలతో హోరెత్తాయి. డీజెలు సృష్టించిన సంగీత హోరులో నగరవాసులు తడిసి ముద్దయా్యరు. నగరవాసులు కొందరు కుటుంబాలతో తరలివెళ్లి శివార్లలోని రిసార్టుల్లో నూతన సంవత్సర వేడుకల్ని ఘనంగా నిర్వహించుకున్నారు. కొత్తసంవత్సరవేడుకల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టిబందోబస్తును ఏర్పాటు చేశారు. నగరంలోని అన్నిఫ్లైఓవర్‌లను మూసివేసారు. విస్తృతంగా డ్రంకెన్‌డ్రైవ్‌లు నిర్వహించారు. ఎక్కడికక్కడ కట్టు దిట్టమైన బందోబస్తును నిర్వహించారు.

**కొనుగోలు దారులతో కిటకిటలాడిన బేకరీలు..**

న్యూఇయర్ వేడుకల సందర్భంగా నగరంలోని బేకరీలన్నీ కిటకిటలాడాయి. బిర్యానీ సెంటర్లు.. బేకరీలముందు భారీగా క్యూలైన్లు దర్శనమిచ్చాయి. నగరవ్యాప్తంగా పలు బేకరీలు ముందు కౌంటర్లు ఏర్పాటు చేసి వేలసంఖ్యలో కేకు అమ్మకాలు జరిపారు. విభిన్న రకాలుగా తయారుచేసిన కేక్‌లను కొనేందుకు యువత ఉత్సాహం చూపించారు. డిసెంబరు 31నేపథ్యంలో బేకరీల నిర్వాహకులు వారంరోజుల ముందునుండే ప్రత్యేక ఏరా్పట్లు చేశారు.

**బయటఫుడ్‌కే అధిక ప్రాధాన్యత..**

భాగ్యనగర వాసులు బయటఫుడ్‌కే ఎక్కువ మక్కువ చూపారు. డిసెంబరు 31వేడుకల నేపథ్యంలో నగరంలోని హోటళ్లు రెస్టారెంట్లు ప్రత్యేక ఆఫర్లు ప్రకటించడంతో జనం వాటిబాట పట్టారు. సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు పలుహోటళ్లు, రెస్టారెంట్లు కస్టమర్లతో కిటకిటలాడాయి. రోజూ ఇళ్లలోతినే రుచులకు భిన్నంగా నగరవాసులు జైకొట్టారు. పలుహోటళ్లు,బిర్యాణీ సెంటర్ల ముందు కౌంటర్లు ఏర్పాటు చేసి ఫ్యామిలీ,జంబోప్యాక్‌లుగా అమ్మారు. పలుహోటళ్ల ముందు ఫుడ్‌పార్సిల్ కోసం జనం క్యూకట్టారు.

**ఏరులై పారిన మద్యం..**

న్యూఇయర్ ఈవెంట్లు,పబ్బులు,ఫాంహౌస్‌ల్లో ప్రత్యేక కార్యక్రమాలు ఉండటంతోపాటు బార్లు, వైన్స్,షాపులకు ఆర్ధరాత్రి వరకు పర్మిషన్ ఇవ్వడంతోనే గ్రేటర్‌లో మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. గత ఏడాదికంటే ఎక్కువశాతమే అమ్మకాలు జరిగాయని ఎక్సైజ్ అధికారులు తెలుపుతున్నారు. గ్రేటర్ పరిధిలో 350 మద్యం దుకాణాలు 246 బార్లు ,25 పబ్‌లు ఉన్నాయి. గత నాలుగు రోజులుగా గ్రేటర్ పరిధిలోని మద్యం దుకాణాలు,బార్‌లలో అమ్మకాలు రెట్టింపయ్యాయని. సాధారణ రోజుల్లో మద్యం అమ్మకాలు తక్కువగా ఉన్నా , సోమ, మంగళ,బుధ వారాల్లో ఎక్కువగా జరిగాయని వ్యాపారులు తెలుపుతున్నారు. న్యూఇయర్ సందర్భంగా అదనపు సమయం ఇచ్చిన నేపథ్యంలో అమ్మకాలు మరింత జోరుగా సాగాయి.అర్ధరాత్రి వరకు చాలామంది మందుబాబులు బార్లు,రెస్టారెంట్లలో బారులుతీరారు. పాత సంవత్సర చివరి రోజైన బుధవారం మద్యాహ్నం నుండే చాలామంది మందుబాబులు బార్లలో,వైన్స్‌ల్లో కనిపించారు..మద్యం తాగే దుకాణాల దగ్గర అన్ని వసతులతో కూడిన గదులు, రకరకాల ఫుడ్‌ఐటమ్ ఆఫర్లు ప్రకటించడంతో ఎక్కువమంది బార్లు రెస్టారెంట్లలోనే కనిపించారు.

## నేడు నుమాయిష్ ప్రారంభం

**గోషామహల్,డిసెంబర్31,ప్రభాతవార్త:** జనవరి మాసం వస్తుదంటే చాలు నగర ప్రజలకు అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన (ఎగ్జిబిషన్)గుర్తుకు వస్తుంది.ప్రతి ఏడు మాదిరిగానే ఈ యేడు కూడా ఎగ్జిబిషన్‌ను ఘనంగా నిర వ్వహించేందుకు సొసైటి నాయకుల ఏర్పాట్లు ముమ్మరం చేశారు. జనవరి ఒకటవ తేదినుంచి నలభై ఐదు రోజుల పాటు నగర ప్రజలను అలరించేందుకుగాను ఎగ్జిబిషన్ సర్వహంగులతో తీర్చిదిద్దుతున్నారు.85 వసంతాల అఖిలభారత ఎగ్జిబిషన్‌ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిల చేతులమీదుగా ప్రారంభించనున్నట్లు కార్యదర్శి బి.ఎన్ రాజేశ్వర్ తెలిపారు.వివిధ పారిశ్రామిక ఉత్పత్తులకు సంబంధించిన స్టాళ్లు దేశ నలుమూలలో ఉన్న పరిశ్రమల వారు తమ ఉత్పత్తులను ప్రదర్శించుకునేందుకుగాను స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు.ఎగ్జిబిషన్‌కు వచ్చే సందర్శకుల కోసం అమ్యూజ్‌మెంట్ పార్క్,కేవలం అరగంటలోనే ఎగ్జిబిషన్‌ను చుట్టముట్టి వచ్చే రైల్‌ను సిద్ధం చేస్తున్నారు. ఫుడ్ కోర్టుల ఏర్పాటుకు గాను స్టాళ్లను కేటాయించారు.అంతేకాకుండా పలురకాల వస్త్రాలు,లెదర్ బ్యాగ్‌లు,పిల్లల కోసం పలు ఆట వస్తువులు,ఐస్‌క్రీం పార్లర్‌లు తదితర ఉత్పత్తుల ప్రదర్శన విక్రయాలను చేపట్టే ందుకుగాను నిర్వాహకులు చర్యలు చేపడుతున్నారు. రంగుల రాట్నం,జెట్‌వీల్,కార్లు,ద్విచక్రవాహనాలు తిరిగే ప్రదర్శన,ఊయ్యాల,జాప్వాల వంటి ఆటల పరికరాలను యుద్ధప్రపతిపాధికన సిద్ధంచేసుకుంటున్నారు.

## రూ కోటి మోసం కేసులో ఒకరి అరెస్ట్

**జూబ్లీహిల్స్, డిసెంబరు 31, ప్రభాతవార్త:** బంజారాహిల్స్‌లోని తాజ్‌డెక్కన్ హోటల్‌లో ఇటీవల భారీ మోసానికి పాల్పడి కోటి రూపాయ లతో ఉడాయించిన వ్యక్తిని పంజాగుట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ. 32లక్షల ను స్వాధీనం చేసుకున్నారు. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.. అత్తాపూర్ గోల్డెన్ హైట్స్‌కు చెందిన సివిల్ ఇంజనీర్ ఒమర్ షరీఫ్ తన స్నేహి తుడైన హమీద్ అలీ అలియాస్ హఫద్ ద్వారా ఇతేశామ్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. పెట్టుబడి, ఆన్‌లైన్ కరెన్సీ, ట్రేడింగ్ పేరుతో అధిక లాభాలు వస్తాయని, తక్కువ బ్రోకరేజీతో ఆన్‌లైన్ కరెన్సీగా మారుస్తామని వారు ఒమర్ షరీఫ్‌ను నమ్మించారు. తద్వారా బంజారాహిల్స్‌లోని తాజ్‌డెక్కన్‌లో డిసెంబరు 21న కోటి రూపాయల నగదుతో ఇతేషామ్ అక్కడి నుంచి పారిపోయాడు. జరిగిన సంఘటనపై ఒమర్ షరీఫ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. బేగంపేట ప్రాంతంలో నిందితుడు కారు వదిలివెళ్లినట్లు గుర్తించిన పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించారు. తద్వారా నిందితుడైన ఇతేషామ్ అలియాస్ అద్నాన్(39)గా అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి రూ. 32 లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మిగిలిన డబ్బులు ఏం చేశారనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రతీ పౌరుడు హక్కులు, బాధ్యతలను సవ్యంగా నిర్వహించాలి : డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంక




పౌరహక్కుల అవగాహన సదస్సులో మాట్లాడుతున్న గండిపేట మండల డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంక

**నార్సింగి, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** భారత రాజ్యాంగం దేశంలోని ప్రతీ పౌరుడికి హక్కులు, బాధ్యతలను నిర్దేశించిందని గండిపేట మండల డిప్యూటీ తహసీల్దార్ ప్రియాంక పేర్కొన్నారు. బుధవారం నార్సింగి సర్కిల్ ఖానాపూర్ కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన "పౌరహక్కుల అవగాహన సదస్సు"కు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ సమగ్రత, సార్వభౌమత్వంను కాపాడుకునేందుకు ప్రతీ పౌరుడికి హక్కులు, విధులు, బాధ్యతలు రాజ్యాంగం ద్వారా సంక్రమించాయన్నారు. ఇవి ప్రజాస్వామ్యంను పరిరక్షించేందుకు ఉపకరిస్తాయన్నారు. పౌరుల స్వేచ్ఛను, గౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కల్పించే హామీలు అనేకమున్నాయన్నారు. సమానత్వపు హక్కుఉ, జీవించే హక్కు, వాక్ స్వాతంత్ర్యపు హక్కు, మత స్వాతంత్ర్యపు హక్కు, రాజ్యాంగ పరిహారపు హక్కులు ఉన్నాయన్నారు. అలాగే రాజ్యాంగం, జాతీయ జెండా, జాతీయ గీతాలను గౌరవించడం, దేశ సార్వభౌమత్వంను, సమగ్రతను కాపాడడం, పెంపొందించడం, దేశ రక్షణకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండడం, ప్రజల ఆస్థులను కాపాడడం, హింసకు దూరంగా ఉండడం, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండడం వంటికి పౌరుల బాధ్యతలని వివరించారు. ఇతరుల హక్కులకు, స్వేచ్ఛకు భంగం కలిగించకుండా మనం నడుచుకోవడం మన బాధ్యత అని తెలిపారు. పౌరుల హక్కులు, బాధ్యతలు, విధులు సురక్షితమైన సమాజంను నిర్మించడంలో ఉపయోగపడుతాయని, ప్రభుత్వంతో పాటు పౌరులు సైతం తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తేనే ప్రజాస్వామ్యం విజయవంతం అవుతుందని, దేశం ప్రగతి పథంలో పయనిస్తుందని ప్రియాంక వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి పద్మాకర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ రామేశ్వరం నర్సిహ్మా, మాజీ సహకార సంఘం చైర్మన్ తోల్‌కట్ట కృష్ణ, మాజీ కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర రాజనర్సింహా చిత్రపటానికి క్షీరాభిషేకం



దామోదర రాజనర్సింహా చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నిమ్స్ ఉద్యోగులు

**జూబ్లీహిల్స్, డిసెంబరు 31, ప్రభాతవార్త:**
నిమ్స్ ఆసుపత్రి ఉద్యోగుల చిరకాల స్వప్నమైన ఆర్జిత సెలవుల నగదు మార్పిడి సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేసి ఉద్యోగుల ఆకాంక్షలకు నెరవేర్చినందుకు నిమ్స్ నర్సింగ్ యూనియన్, సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం మంత్రి దామోదర రాజనర్సింహా చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రివర్యులకు నిమ్స్ నర్సింగ్ యూనియన్ ప్రతినిధులు, సిబ్బంది మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయం వల్ల నిమ్స్ సిబ్బంది ఆర్థిక, సామాజిక భద్రతకు కీలక మైలురాయిగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. నిమ్స్ నర్సింగ్ యూనియన్ తరుపున, ఈ ఉత్తర్వులు సాధ్యమయ్యేలా సహకరించిన ప్రభుత్వ యంత్రాంగానికి, నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప, మెడికల్ సూపరింటెండెంట్ నిమ్మ సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులోనూ నర్సింగ్ సిబ్బంది సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందనే నమ్మకం వ్యక్తం చేస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో నర్సింగ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## నిమ్స్‌లో పదవీవిరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం



పదవీవిరమణ పొందిన ఉద్యోగులు.

**జూబ్లీహిల్స్, డిసెంబరు 31, ప్రభాతవార్త:**
నిమ్స్ ఉద్యోగులు పలువురు బుధవారం పదవీ విరమణ చేశారు. పాత ఓపిడి భవనం మొదటి అంతస్తు లెర్నింగ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆసుపత్రి ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతివీర్ వీరిని ఘనంగా సత్కరించారు. ఆసుపత్రికి వారు అందించిన సేవల్ని కొనియాడారు. పదవీ విరమణ పొందిన వారిలో ల్యాబ్ టెక్నీషియన్లు సి.పద్మశ్రీ, డి.ఎన్ భరత్ భూషణ్, సీనియర్ సెక్రటేరియల్ అసిస్టెంట్ బయజీద్ షహీద్ షేక్, పి. శ్రీనివాసరావు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్యగౌడ్, మార్త రమేష్, హెచ్‌ఆర్‌డి స్టాఫ్ ఏఎన్ జ్యోతి శైలజ, పారామెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, వివిధ ఉద్యోగుల సంఘ నాయకులు, ఉద్యోగులు వారి బంధువులు పాల్గొన్నారు.

## న్యాయవాద వృత్తి ఎంతో పవిత్రమైంది

..పారిశ్రామిక ట్రిబ్యునల్ చైర్మన్ రాధా దేవి



బార్ అసోసియేషన్ ఆఫ్ లేబర్ కోర్ట్ ముద్రించిన నూతన సంవత్సర డైరీని ఆవిష్కరిస్తున్న పారిశ్రామిక ట్రిబ్యునల్ చైర్మన్ కోకా రాధా దేవి

**చిక్కడపల్లి డిసెంబర్ 31 (ప్రభాతవార్త ):**
న్యాయవాద వృత్తి ఎంతో పవిత్రమైనదని లేబర్ కోర్ట్ కోఆపరేటివ్ ట్రిబ్యునల్ సభ్యురాలు, పారిశ్రామిక ట్రిబ్యునల్ చైర్మన్ కోకా రాధా దేవి అన్నారు. బుధవారం బార్ అసోసియేషన్ ఆఫ్ లేబర్ కోర్ట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.రఘురాం రెడ్డి, ఎం.మధుసూదన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర డైరీ ఆవిష్కరణ సభ జరిగింది. కార్యక్రమంలో కోశాధికారి ఎం.కిరణ్ కుమార్ రెడ్డి,స్పోర్ట్స్ అండ్ సాంస్కృతిక విభాగం కార్యదర్శి తిరుపతి రెడ్డి,సభ్యులు వై.రంజిత్ రెడ్డి, సిహెచ్ ప్రతాప్ లింగం, సీనియర్ కార్యవర్గసభ్యుడు టివి.రమేష్, సభ్యులు పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు దుప్పట్ల పంపిణీ



నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న స్కైఫౌండేషన్ అధ్యక్షులు

**ముషీరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**
రోడ్డుపై నిద్రిస్తున్న నిరాశ్రయులకు స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు. నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విపరీతమైన చలిలో ఫుట్‌పాత్‌లపై నిద్రిస్తున్న అనాథలకు మంగళవారం అర్ధరాత్రి దుప్పట్లు కప్పి, వారి క్షేమసమాచారాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్కైఫౌండేషన్ వ్యవస్థాపక అధ్య క్షులు డాక్టర్ వై.సంజీవకుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని పాల్గొన్నారు.

## జనవరి 3న ఛలో అసెంబ్లీ

**చిక్కడపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ శాసనమండలి ప్రతిపక్షనేత సిరికొండ మధుసూదన చారి డిమాండ్ చేసారు. బుధవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఆటో డ్రైవర్ల సంఘాల జె ఏ సి అధ్వర్యములో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ జనవరి మూడున చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించాలని సదస్సు నిర్ణయించింది. మధుసూదనాచారి గారు మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలు శాసనమండలి లో చర్చకు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆటో మీటర్ చార్జీలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర నాయకులు వి.ఎస్ బోస్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఆటో కార్మికులకు రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ సదస్సు కు జె ఏ సి కన్వీనర్, ఏ ఐ టి యు సి నాయకులు బి వెంకటేశం అధ్యక్షత వహించారు. అనంతరం వెంకటేశం మాట్లాడుతూ ఆటో కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. జనవరి మూడున జరిగే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వెంకటేష్, ఐఎన్‌టి యు సి నేత నర్సింహ రెడ్డి, దయానంద్ బీఆర్టీయూ నాయకులు ఏ. మారయ్య టి ఎన్ టి యు సి నేత యాదగిరి, సిపిఎంఎల్ మాస్ లైన్ నాయకురాలు రమాదేవి టి యు సి ఐ నేత వి ప్రవీణ్ శ్రీనివాస్, శివానంద్, తెలంగాణ జాగృతి నాయకులు ఎంఏ సలీం, టిఏడిఎస్ నాయకులు సత్తి రెడ్డి సహా నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ రంగాల్లోనూ రిజర్వేషన్లను సాధించుకుందాం : విశారదన్ మహారాజ్



కార్యక్రమంలో పాల్గొన్న బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ డా, విశారదన్ మహారాజ్

**చిక్కడపల్లి డిసెంబర్ 31 ,ప్రభాతవార్త :**
బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలందరికీ ప్రైవేట్ రంగాల్లోనూ రిజర్వేషన్లను సాధించుకోవాల్సిన అవసరం ఉందని బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డా, విశారదన్ మహారాజ్ అన్నారు. బుధవారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలోని దొడ్డి కొమరయ్య హాల్లో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర ముఖ్య ప్రతినిధుల సభలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా ముఖ్యంగా తెలంగాణలో బీసీ ప్రజలకు 50 రిజర్వేషన్లు ఎస్సీ ప్రజలకు 20 శాతం ఎస్టీ ప్రజలకు 10 మత మైనారిటీలకు 10శాతం రిజర్వేషన్లు మొత్తం 90శాతం రిజర్వేషన్లు సాధించుకునే వరకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మీద పోరాటం చేద్దామన్నారు. అందుకు నూతన సంవత్సరం జనవరి నుంచి సామాజిక మహా పోరాటం 90శాతం రిజర్వేషన్ల వాటాయుద్ధం పేరుతో భారీ ఆందోళనకు శ్రీకారం చుట్టబోతున్నట్లుగా తెలిపారు. పేద అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లను జేఏసీ సమర్థిస్తుందని వారు ఆ పరిధిలోనే ఉండాలన్నారు. సమస్త రంగాలలో 90శాతం బీసీ ఎస్సీ ఎస్టీలకు 90శాతం వాటా దక్కాల్సిందేనని యావత్ తెలంగాణలో రాష్ట్రం నుంచి జిల్లా మండలం గ్రామం వరకు బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీని విస్తరించి బలోపేతం చేస్తామని సామాజిక న్యాయం రాజ్యాధికార సాధనే అంతిమ లక్ష్యంగా జేఏసీ ముందుకు సాగుతుందన్నారు. ఆ తర్వాత బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ స్వధర్మ ఉద్యమం పోస్టర్లను టీ షర్ట్స్, కరపత్రాలని ప్రొఫెసర్లు రామయ్య యాదవ్, నాగం కుమారస్వామి చంద్రయ్య చేతుల మీదుగా ఆవిష్కరింపజేసి తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నూతన సంపూర్ణ కమిటీని జేఏసీ రాష్ట్ర ముఖ్య ప్రతినిధుల సభలో ఎన్నుకుని వారి చేత ప్రకటింపజేశారు. బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడిగా తోట రాఘవేంద్ర ముదిరాజ్ ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు ఆయా జిల్లాల అధ్యక్షులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్మికుల బదిలీలు, ఇతర పెండింగ్ సమస్యలను పరిష్కరించండి

-జలమండలి ఎండీకి జెఎసి చైర్మన్ రాజిరెడ్డి విజ్ఞప్తి



ఎండీ అశోకొరెడ్డితో రాజిరెడ్డి, రాంరెడ్డి, శ్రావణ్, రాఘవేందర్ తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 31,ప్రభాతవార్త:**
జలమండలిలో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల, కార్మికుల బదిలీలు, ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు, హెచ్ఎండబ్ల్యూఎస్ ఎస్.బి కార్మిక సంఘాల జెఏసి చైర్మన్ మొగుళ్ళ రాజిరెడ్డి విజ్ఞప్తి చేసారు. హైదరాబాద్, ఖైరతాబాద్ జలమండలి కార్యాలయంలో బుధవారం జలమండలి ఎండీ, కే.అశోక్ కుమార్ రెడ్డి ను కలసి విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. క్షేత్రస్థాయిలో జల సంరక్షణలో ప్రజలు, సంఘాలు, కార్పొరేట్ సంస్థలను భాగస్వాములను చేసే లక్ష్యంతో ప్రారంభించిన జల్ సంచయ్ జన్ భాగీదారీ విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన హైదరాబాద్ మెట్రో నీటి సరఫరా, మురుగునీటి బోర్డు మున్సిపల్ కార్పొరేషన్ల విభాగంలో రెండో ర్యాంకు సాధించి, జాతీయ అవార్డు ను స్వీకరించినందుకు అశోక్ కుమార్ రెడ్డిని అభినందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసారు. 3లక్షల రూపాయల హెల్త్ ఇన్సూరెన్స్‌ను పెంచి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్న 10 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ ను జలమండలి ఉద్యోగులకు కూడా వర్తింపజేయాలని, అలాగే 20 ఏళ్ళు పైబడి పనిచేస్తున్న వాటర్ సప్లై, సీవరేజ్ బోర్డ్, గార్డెనింగ్ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించాలని, జలమండలిలో ఉద్యోగ సంఘాల గుర్తింపు ఎన్నికలను వెంటనే నిర్వహించాలని కోరారు. అనంతరం మొగుళ్ళ రాజిరెడ్డి మాట్లాడుతూ 2014 నుండి పెండింగ్ లో ఉన్న జలమండలి కార్మికుల అనేక సమస్యలు పలు సార్లు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని, అయన ప్రత్యేక చొరవ తీసుకొని చాల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేసాడని, ఇంకా పెండింగ్ లో ఉన్న కొన్ని సమస్యలను కూడా పరిష్కరించడానికి పోరాటాలు చేస్తూనే ఉన్నదని తెలిపారు. ఎండీని కలిసిన వారిలో కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, శ్రావణ్, రాఘవేందర్ తదితరులు ఉన్నారు.

## భారతీయ కుటుంబ జీవన విధానంలో మహిళల పాత్ర కీలకం



సప్త శక్తి సంఘం సమావేశంలో పాల్గొన్న వక్తలు

**చాంద్రాయణగుట్ట, డిసెంబర్ 31 ప్రభాతవార్త :**
భారతీయ కుటుంబ జీవన విధానంలో మహిళల పాత్ర కీలకమైందని రాష్ట్రీయ సేవికా సమితి అఖిల భారతీయ కార్యవాహిక అన్నదానం సీతా గాయత్రి అన్నారు. పాతబస్తీ కందికల్ గేట్ సరస్వతీ విద్యా మందిర్ ఉన్నత పాఠశాలలో సప్త శక్తి సంఘం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమాజంలో మహిళలు వేస్తున్న తప్పటడుగుల గురించి వివరించారు. గృహిణి సంతోషంగా వంట చేసి తన కుటుంబ సభ్యులకు వడ్డిస్తే వారు విజ్ఞాన వంతులై సత్ప్రవర్తనతో మెలుగుతారన్నారు. దొంగ వండిన వంట తిని ఒక సాధువు అతనిలా వ్యవహరించినట్లు వివరించారు. మహిళలు సీరియల్స్ చూస్తూ వంట చేస్తే వారిలో కోపం, ఆక్రోషం, అసూయ పెరుగుతాయన్నారు. విచ్చలవిడిగా సెల్‌ఫోన్ల వాడకం వల్ల కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలు తగ్గి దూరం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆహారం ఆర్డర్ చేసుకొని తినటం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. విహెచ్‌పి దుర్గా వాహిని రాష్ట్ర కన్వీనర్ వాణి సక్కుబాయి మాట్లాడుతూ స్త్రీ గొప్ప శక్తి స్వరూపమన్నారు. జాతి నిర్మాణంలో, దేశాభివృద్ధిలో భాగస్వాములైయ్యారన్నారు. ఆధునిక మహిళలు ఎన్నో రంగాలలో రాణిస్తున్నారన్నారు. డాక్టర్ నీలిమ మాట్లాడుతూ స్త్రీలలో సప్తశక్తులు వికసించటానికి సమావేశాలు దోహదపడతాయన్నారు. ఈ సమావేశంలో సేవికా సమితి సేవికలు వసుమతి, తేజస్విని, అక్షిత, మహిళలు, పోషకులు, మాతాజీలు పాల్గొన్నారు.

## మిలటరీ సమీప బస్తీలకు దారిపై ప్రత్యేక దృష్టి : ఎంపి ఈటల



మల్కాజ్‌గిరి లోక్‌సభ సభ్యులు ఈటెల రాజేందర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న శ్రీరాంనగర్ వాసులు

**కుత్బుల్లాపూర్, డిసెంబరు 31 ప్రభాతవార్త**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పలు బస్తీలు, కాలనీల గుండా సుచిత్రా చౌరస్తావరకు మిలటరీ ప్రాంతం గుండా దారిఇప్పించేందుకు శాయశక్తులా కృషిచేస్తానని మల్కాజ్‌గిరి లోక్‌సభ సభ్యులు ఈటెల రాజేందర్ హామీ ఇచ్చారు. బుధవారం కుత్బుల్లాపూర్ చింతల్ శ్రీరాంనగర్ వాసులు గత ఎనమిది నెలలుగా బోయిన్‌పల్లి, సుచిత్రా చౌరస్తావరకు రోడ్డు విస్తరణపనులపై పెట్టిన విజ్ఞప్తుల తోపాటు స్థానికులు మరికొన్ని విజ్ఞప్తులను ఆయనకు అందజేశారు. ఈసందర్భంగా స్థానిక నాయకులు పెంటయ్య ముదిరాజ్, సీనియర్ నాయకులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్‌గౌడ్, స్వచ్ఛంద సంఘ సేవకులు కోలా రవిందర్‌ముదిరాజ్‌లతో కలిసి స్థానికులు పెద్దఎత్తున పాల్గొని ఎంపి ఈటెల రాజేందర్‌తో కలిసి పర్యటించారు. ఈసందర్భంగా స్థానికులను ఉద్దేశించి ఈటెల రాజేందర్‌ను కలిసిన స్థానికులు తమకు శ్రీరామ్ నగర్,పద్మానగర్, బ్యాంక్‌కాలనీ తదితర ప్రాంతాలనుండి సుచిత్రా చౌరస్తావరకు మిలట్రీ రోడ్డును విస్తరించాల్సిన అవసరం గురించి వివరించారు. గత ఎనమిది నెలలుగా స్థానికులు చేస్తున్న విజ్ఞప్తుల మేరకు రోడ్డు విస్తరణ పనులు మిలట్రీ ప్రాంతంగుండా ప్రధాన రహదారి విస్తరణపై సంబందిత మిలటరీ అధికారులతో చర్చించి భారత రక్షణ మంత్రితో చర్చించి వీలైనంతమేరకు తగు సహాయ సహాకారాలు అందిస్తానని హామీఇచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు పెంటయ్య ముదిరాజ్ మాట్లాడుతూ కూకట్‌పల్లి, మూసాపేట్ నుండి ఐడిఎ జీడిమెట్ల మీదుగా ఆల్వాల్‌కు మెట్రోరైల్ ప్రతిపాదన, బాలానగర్ నుండి గండిమైసమ్మచౌరస్తా వరకు ఫ్లైఓవర్ నిర్మాణాలను చేపట్టాలని విజ్ఞప్తిచేశారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలో సుమారు ఆరు లక్షల ఓటర్లు వున్నందున స్థానిక ప్రజలు, కార్మికులలతో మినీ ఇండియాను తలపిస్తుందని వీరి అవసరాలకు అనుగునంగా విజయవాడ, విశాఖపట్నం కేంద్రాలకు సుచిత్రాజంక్షన్ నుండి రైళ్లు వెలుతున్నందున స్థానికంగా జంక్షన్‌ను ఏర్పాటుచేయడం ద్వారా లింగంపల్లి, చర్లపల్లి స్టేషన్లతో సమానంగా సుమారు 20కిలోమీటర్ల దూరంలో ఉన్న సుచిత్రా సెంటర్‌ను రైల్వేస్టేషన్‌గా మార్చి ప్రజలకు, కార్మికలోకానికి సహాయపడాలని విజ్ఞప్తిచేశారు. బాపూనగర్‌నుండి సుచిత్రా స్టేషన్ వరకు సుమారు1.5కిలోమీటర్ల దూరం మిలటరీ ప్రాంతం ఉన్నందున దానికి రోడ్డు మార్గాన్ని ఏర్పాటుచేయడంద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని విజ్ఞప్తిచేశారు. కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి 15 డివిజన్లుగా విభజించబడటంతో పాటు కూకట్‌పల్లి, మూసాపేట్, ఐడిఎ జీడిమెట్ల, అల్లాల్ వరకు మెట్రోరైల్ పొడిగించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తిచేయగా దీనికి స్పందించిన మల్కాజ్‌గిరి లోక్‌సభ సభ్యులు ఈటెల రాజేందర్ పలు సమస్యపై దేశరక్షణమంత్రితో చర్చించి న్యాయం చేస్తానని ప్రజలకు హామీఇచ్చారు. ఈసందర్భంగా శ్రమశక్తి అవార్డు గ్రహీత ముద్దాపురం మదన్‌గౌడ్, స్వచ్ఛంద పర్యావరణ పరిరక్షణ సేవకులు కోలా రవిందర్ ముదిరాజ్, బాపూనగర్ సంక్షేమ సంఘ అధ్యక్షులు పెంటయ్య ముదిరాజ్‌లతో పాటు స్థానికులు పాల్గొని సమస్యలను వివరించారు.

## మహిళ అదృశ్యం

**ముషీరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** మానసిక పరిస్థితి సరిగా లేని మహిళ కనిపించకుండా పోయిన ఘటన ముషీ రాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ముషీరాబాద్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ముషీరాబాద్ జెమిని కాలనీలో వి.పద్మ (56) పెద్ద కుమారుడు గణేష్‌తో కలసి నివసిస్తోంది. డిసెంబర్ 28న ఇంటి నుంచి బయటకు వెళ్లింది. గతంలో ఆమె బయటకు వెళ్లినా సాయంత్రం వరకు ఇంటికి వస్తూ ఉండేది. అదే విధంగా తిరిగి వస్తుందని భావిం చిన కుటుంబ సభ్యులు పద్మ కోసం రాత్రి వరకు వేచి చూశా రు. అయినప్పటికీ పద్మ తిరిగి రాకపోవటంతో తెలిసిన వారి ని, బంధువులను విచారించినప్పటికీ ఆచూకీ తెలియక పోవటంతో కుటుంబ సభ్యులు ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గత 15 సంవత్సరాలుగా పద్మ మానసిక పరిస్థితి సరిగా లేదని కుటుంబసభ్యులు తెలియచేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**అత్తాపూర్ డిసెంబర్31,ప్రభాతవార్త :**
రాజేంద్రనగర్ దళిత నాయకుల ఆధ్వర్యంలో బుధవారం రాజేంద్రనగర్‌లోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ,మాజీ అధ్యక్షులు గుడిసె యాదయ్య, పచ్చ నర్సింగ్ రావు, పంబల రాజు, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు సంజీవ పత్యారా నరసింహ, నవ జ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షులు మంగళారం శ్రీనివాస్ కావలి అనంతరం, గారు సునిగంటి పెంటయ్య పెండ్యాల జంగయ్య బచ్చల రాజు నిమ్మల మురళి గారు వెంకటేష్ సంజు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాల్లో లష్కర్ జిల్లా ఏర్పాటుకు కృషి చేయాలి



వినతి పత్రాన్ని ప్రదరిశిస్తున్న లష్కర్ జిల్లా సాధన సమితి ప్రతినిధులు

**సికింద్రాబాద్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**
రెండు శతాబ్దాల చరిత్ర ఉన్న సికింద్రాబాద్‌ను ప్రత్యేక మున్సిపల్ కార్పోరేషన్ గా ఏర్పాటు చేయాలని ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ శాసనసభ సమావేశాలలో ప్రభుత్వంపై వత్తిడి తీసుకు రావాలని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని గౌరవ శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులకు లష్కర్ జిల్లా సాధన సమితి తరపున ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో వారు విలేకరులతో మాట్లాడుతూ సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు కొత్తగా ఏర్పాటైన దాదాపు 65 డివిజన్ లను కలుపుకొని మున్సిపల్ కార్పోరేషన్ ను ఏర్పాటు చేయాలనే డిమాండ్ స్థానిక ప్రజలకు తీవ్రంగా ఉందన్నారు. 1956 కు ముందు ప్రత్యేక మున్సిపల్ కార్పోరేషన్ గా కొనసాగిన సికింద్రాబాద్ ను ప్రస్తుతం జరుగుతున్న బిబీలీది పునర్విభజన లో కూడా ప్రత్యేక మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని ప్రజల నుండి అనేక డిమాండ్లు వస్తున్న తరుణంలో స్థానిక శాసనసభ్యులైన మీరు ప్రజల మనోభావాలు, ఈ ప్రాంత చరిత్రను దృష్టిలో ఉంచుకొని సికింద్రాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ ఏర్పాటు చేసే విధంగా శాసనసభ సమావేశాలలో ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి ఈ ప్రాంత ప్రజల కల సాకారం చేసే దిశగా కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలరాజు యాదవ్, మిట్టపల్లి బాబురావు, శైలేందర్‌లు పాల్గొన్నారు.

## బిసి-ఏ రిజర్వేషన్ సాధనకు ప్రణాళికా బద్దంగా ఉద్యమం

-ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్



సమావేశంలో మాట్లాతున్న జ్ఞానేశ్వర్‌ముదిరాజ్, శంకర్ ముదిరాజ్, గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు

**హైదరాబాద్ డిసెంబర్ 31,ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో ముదిరాజ్ జాతి అనాదిగా ఎదుర్కొంటున్న బీసీడీ నుండి బీసీఏ సాధన కోసం త్వరలోనే ముదిరాజ్ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో ఉద్యమానికి సిద్ధం చేస్తున్నామని ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చొప్పరి శంకర్ ముదిరాజ్ జెఏసి తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజులు తెలిపారు. ఈ మేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు ముదిరాజ్ సంఘాల నాయకులతో కలిసి వారు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలో రిజర్వేషన్లు అనుకూలించకపోయిన భారీ స్థాయిలో విజయం సాధించిన సర్పంచులకు ఉపసర్పంచ్‌లకు వార్డు సభ్యులకు రవీంద్ర భారతి వేదికగా ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి అంచనాల కు మించి హాజరైన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ స్ఫూర్తిని జాతి ఐక్యత కోసం ముదిరాజ్ జాతి ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సదా కొనసాగించాలని వారు పిలుపునిచ్చారు.అదేవిధంగా రాష్ట్రంలో ముదిరాజులు ఎదుర్కొంటున్న సమస్యలను గ్రామీణ స్థాయి నుండి తెలుసుకొని వాటి పరిష్కారం కొరకు త్వరలో ఏర్పడబోయే ముదిరాజ్ సంఘాల సమన్వయ కమిటీ ప్రత్యేకంగా శ్రద్ధ వహిస్తుందన్నారు. అలాగే రాబోయే మున్సిపల్ ఎన్నికల తో పాటు ఎంపీటీసీ జెడ్పిటిసి స్థానాలలో సైతం ముదిరాజు బిడ్డలు ఐక్యంగా కలిసి రికార్డు స్థాయిలో విజయాలు సాధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘాల నాయకులు మద్దెల సంతోష్ ముదిరాజ్, పిట్ల నగేష్ ముదిరాజ్, అల్లుడు జగన్ ముదిరాజ్, సలేంద్ర శివయ్య ముదిరాజ్, నిజ్జన రమేష్ ముదిరాజ్, కట్ల సదానందం ముదిరాజ్, చాట్ల మల్లేశం ముదిరాజ్ , కంచం లక్ష్మణ్ ముదిరాజ్, గుర్రం బుర్రన్న ముదిరాజ్, భాస్కర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## త్వరలో డివిజన్‌ల అభివృద్ధికి కోటి నిధులు

-మంత్రి పొన్నం ప్రభాకర్



మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతిపత్రాన్ని సమర్పిస్తున్న గాంధీనగర్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్

**చిక్కడపల్లి డిసెంబర్ 31 ప్రభాతవార్త :** డివిజన్ ల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని డివిజన్ల అభివృద్ధి కొరకు కేటాయించిన 1 కోటి రూపాయల నిధులను వెంటనే విడుదల అయ్యేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. బుధవారం గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ పావని వినయ్ కుమార్, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్ మంత్రిని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. డివిజన్ లో కావలిసిన అభివృద్ధి పనుల వివరాలను మంత్రికి వివరించారు. అందుకు కావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. జి హెచ్ ఎం సి నుండి మంజూరు కావలిసిన మరో 1కోటి నిధులను డివిజన్ ల అభివృద్ధి కొరకు మంజూరు చేసి పనులను పూర్తి చేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసి డివిజన్ అభివృద్ధి పనులకు సహకరించాలని మంత్రిని కోరారు.

## వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

**సైఫాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త:**
జై శంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఎస్సీ బాలికల గురుకులంలో ఒక విద్యార్థినినీ విచక్షణారహితంగా కొట్టిన వార్డెన్ భవానిపై ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకుని విద్యార్థులకు పూర్తి రక్షణ కల్పించాలని చైతన్య మహిళా సంఘం డిమాండ్ చేసింది. భవాని ఒక బాలికను చేతులపై విపరీతంగా కొట్టడమే కాకుండా బూతులు కూడా తిట్టారని సంఘం రాష్ట్ర కన్వీనర్ జ్యోతి, కో-కన్వీనర్లు శ్రీదేవి, రాధా ఆరోపించారు. ఆ బాలికి వార్డెన్‌ను ఎంత బ్రతిమాలిన ఆమె పట్టించుకోకుండా మూర్ఖంగా విద్యార్థులంతా చూస్తుండగానే రూంలోకి తీసుకువెళ్ళి తలుపులు బంధించి కొట్టిన వీడియోను చూస్తుంటే మనం నాగరిక సమాజంలో ఉన్నామా? లేక అటవీక సమాజం ఉన్నామా? అన్న సందేహం కలుగుతున్నదన్నారు. వార్డెన్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

## విజయ్‌కుమార్‌ని పరామర్శించిన మర్రి పురూరవారెడ్డి



బీజేపీ నాయకుడు విజయ్‌కుమార్ ని పరామర్శిస్తున్న బీజేపీ యువ నాయకులు మర్రి పురురవారెడ్డి.

**బేగంపేట డిసెంబరు 31,ప్రభాతవార్త**
తగిన విశ్రాంతి తీసుకోవాలంటూ బేగంపేట బీజేపీ సీనియర్ నాయకులు విజయ్‌కుమార్ కు బీజేపీ యువ నాయకులు మర్రి పురురవారెడ్డి సూచించారు.బేగంపేట కు చెందిన బీజేపీ సీనియర్ నాయకులు విజయ్‌కుమార్ ఇటీవల కంటికి శస్త్ర చికిత్స చేయించుకుని బ్రాహ్మణవాడీలోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెల్సుకున్న బీజేపీ యువ నాయకులు మర్రి పురురవారెడ్డి బుధవారం విజయ్‌కుమార్‌ను పరామర్శించి జాగ్రత్తగా ఉండాలంటూ సూచించారు.మర్రి వెంట డివిజన్ అధ్యక్షులు మహేష్‌కుమార్,ఉపాధ్యక్షులు సంతోష్,ప్రధాన కార్యదర్శి బాబురావు,మహిళా అధ్యక్షురాలు సంధ్య లక్ష్మి,విశాల్,వికాస్ తదితరులు ఉన్నారు.

## పార్టీ పట్ల అంకితభావం,సేవా తత్వం ఉన్న వ్యక్తులనే గెలిపించుకోవాలి

-బండి రమేష్

**బేగంపేట డిశంబరు 31,ప్రభాతవార్త**
పార్టీపట్ల అంకితభావం,సేవా తత్వం ఉన్న వ్యక్తులనే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కార్పోరేటర్లుగా గెలిపించుకోవాలని,స్థానికులు ఎవరి పనితీరు బావుందంటూ సూచిస్తే వారికి టికెట్ ఇస్తాం అని టీపీసీసీ ఉపాధ్యక్షుడు ,కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పిలుపు నిచ్చారు. బుధవారం నియోజకవర్గం పరిధిలోని బేగంపేట డివిజన్ లో డివిజన్ అధ్యక్షుడు గౌరపల్లి రమేష్,విశాల్‌సుధామ్,స్థానిక నాయకులతో కల్సి సమస్యలపై బండి పాదయాత్ర నిర్వహించారు.తన దృష్టికి వచ్చిన డ్రైనేజీ సమస్యపై స్పందించిన బండి వెంటనే ఆ ప్రాంతం నుంచి సంబంధిత శాఖాధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్యను వివరించారు.వెంటనే సమస్య పరిష్కరించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చూసి ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీవైపు ఆకర్షితులవుతున్నారని అన్నారు. స్థానికంగా ఉన్న సమస్యలపై అధికారులు ఎప్పటి కప్పుడు తనిఖీలు నిర్వహించి వెంటనే పరిష్కరించాలన్నారు.ప్రజలే అభ్యర్థులను నిర్ణయించుకోవాలని బండి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రమేష్,విశాల్‌సుధాం, లక్ష్మయ్య, హాజీటోచర్ ,నర్సింగ్,రమాదేవి,దర్గ కరుణాకర్,ఎరుకల సురేష్,భరత్, పర్వేజ్,ఆలీ మహిళలు పాల్గొన్నారు.

## వైస్ చైర్మన్ గోవింద్‌రాఠికి ఘన సన్మానం



మహేష్ బ్యాంకు వైస్ చైర్మన్ గోవింద్‌రాఠిని శాలువ కప్పి సన్మానిస్తున్న బిజెపి నాయకులు శంకర్‌లాల్ యాదవ్ తదితరులు

**అఫ్జల్‌గంజ్,డిసెంబర్31 ప్రభాతవార్త:** సుల్తాన్‌బజార్ హస్మత్‌గంజ్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహేష్‌బ్యాంకు వైస్ చైర్మన్ గోవింద్‌రాఠిని వివిధ పార్టీకి చెందిన నాయకులు, హిందుసంఘాల నాయకులు అభినందించారు.ఈ కార్యక్రమంలో హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆశీర్వాదం అంద చేశారు.కార్పొరేటర్ గొంటిశంకర్‌యాదవ్,ఉత్సవ సమితి మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ భగంత్‌రావు,విఠలేశ్వర మందిరం అధ్యక్షులు వి.కిషన్‌యాదవ్,మహేష్‌బ్యాంకు మాజీ చైర్మన్‌రమేష్‌కుమార్‌బంగ్,రాజస్థాన్ ప్రగతి సమాజ్ ప్రతినిధులతోపాటు గొల్కొండ జిల్లా నాయకులు రమేష్‌లాల్ యాదవ్,నటరాజ్ నామ్‌దారి,గోషామహల్ డివిజన్ బిజెపి నాయకులు శంకర్‌లాల్‌యాదవ్‌లతోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు,హిందు సంఘాల నాయకులు కలిశారు.

## దేవి దేవాలయంలో వైభవంగా మహా పడిపూజ



అయ్యప్పస్వామి పడిపూజలో స్వాములు, నిర్వాహకులు

**చాంద్రాయణగుట్ట, డిసెంబర్ 31 ప్రభాతవార్త :**
చాంద్రాయణగుట్ట దేవి దేవాలయంలో బుధవారం అయ్యప్పస్వామి మహా పడిపూజ వైభవంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాజుల వెంకటరమణ ఆధ్వర్యంలో జరిగిన పడిపూజలో జగన్ గురుస్వామి గణపతి హోమం, స్వామి అభిషేకం, హారతి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సమీప బస్తీల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై హరిహర పుత్రుని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్ ముదిరాజ్, ప్రమోద్ కుమార్ కార్వాంకర్, గురుస్వాములు నవీన్ గౌడ్, శ్రీధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ప్రేమ,శాంతితో మెలగాలి : జంపనప్రతాప్



బోయినపల్లిలో జంపనప్రతాప్‌కు న్యూ యర్ శుభాకాంక్షలు తెలుపుతున్న అభిమానులు

**కంటోన్మెంట్,డిసెంబర్ 31 ప్రభాతవార్త:** నూతన సంవత్సరంలో అడుగుపెడుతున్న ప్రతి ఒక్కరు ప్రేమ,శాంతితో ఉండాలని ఆల్ ఇండియా కంటోన్మెంట్ బోర్డ్స్ అసోసియేషన్ వైస్ చైర్మన్, మాజీ వి.పి.జంపనప్రతాప్ తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని బుధవారం బోయిన్‌పల్లిప్లే గ్రౌండ్ వద్ద జె.పి.యూత్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలకు జంపన ముఖ్య అతిథిగా హాజరై కేక్‌కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు జంపన రవి, వరప్రసాద్, శశి, బండి శ్రీనివాస్, వాసు గౌడ్, సాయిబాబా యాదవ్, ప్రభుకుమార్ గౌడ్, స్టాల్లీ,సత్య నారాయణ, ముఖేశ్ పాల్గొన్నారు.

**క్రీడాకారులను ప్రోత్సహించాలి . ..**

క్రీడల అబివృద్ధికి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ అండగా ఉంటుందని ఛీఫ్ ప్యాట్రన్ జంపనప్రతాప్ తెలిపారు. తెలంగాణ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సర్దార్ వల్లబాయ్ పటేల్ మెమోరియల్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కంసారి బజర్‌కు చెందిన భరత్ కుమార్ 74 కిలోల మొదటి స్థానంలో గోల్డ్ మెడల్ సాధించినందుకు ఆయనకు శాలువకప్పి ఘనంగా సత్కరించారు.

## 3న సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవ సభ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్

**సైఫాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త:** భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సభ జనవరి 3వ తేదీ సాయంత్రం సరూర్‌నగర్ స్టేడియంలో మేమెంతో-మాకంత... 42 శాతం బిసి (ఎబిసిడి) రిజర్వేషన్ సాధన కోసం చలో హైదరాబాద్ పేరిట భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఎస్సీ, ఎస్టీ, బిసి, ఎంబిసి అండ్ మైనార్టి జెఎసి ప్రకటించింది. ఈ మేరకు బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గాలి వినోద్‌కుమార్ ఈ సభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సభలో ముఖ్యఅతిధిగా ఆర్‌పిఐ (భీమ్‌రావ్ అంబేద్కర్) జాతీయ అధ్యక్షుడు డా.భీమ్‌రావ్ యశ్వంత్ అంబేద్కర్ పాల్గొంటారని, అలాగే గౌరవ అతిధులుగా పద్మశ్రీ కల్పనసరోజ్, ప్రీతిహరిత్, విమలక్క, సయ్యద్ అజీజ్‌పాషా, ఎస్.రాములునాయక్, అశోక్‌చింతోరే, రెవరెండ్ డా.కె.వి.ఎన్.జాకబ్, వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి, గురుస్వామి, డాక్టర్ మేజర్ చంద్రకాంత్ పాల్గొంటారని వివరించారు. ఈ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు సయ్యద్ ఏజాజ్, మైసయ్య, బాబు తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్ లాకప్ డెత్‌కు కారణమైన ఎస్ఐని తక్షణమే అరెస్టు చేయాలి

**సైఫాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త:** కోదాడలో దళిత యువకుడు రాజేష్‌పై లాకప్ డెత్‌కు పాల్పడిన సబ్ ఇన్‌స్పెక్టర్‌ను తక్షణమే అరెస్టు చేయాలని, రాజేష్ మృతదేహానికి రీపోస్టుమార్టం చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితుల జీవించే హక్కును కాంగ్రెస్ ప్రభుత్వంలోని పోలీసులు కాలరాస్తున్నారని, బాధ్యులపై చర్యలు తీసుకోకుండా రాష్ట్ర డిజిపి శివధర్‌రెడ్డి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. బుధవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వడ్లమూరి మాట్లాడుతూ దళితలపై దాడులు జరుగుతున్నప్పటికి జాతీయ, రాష్ట్ర ఎస్సీ కమిషన్‌లు స్పందించడం లేదన్నారు. రాజేష్ మృతికి కారణమైన ఎస్ఐని సర్వీసెస్ నుంచి తొలగించాలని, రాజేష్ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు నక్కా దేవేందర్, చొప్పరి సుబ్బారావు, కె.నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో ఆర్ఎస్.రెడ్డి,సంజీవరెడ్డిల సేవలు మరువలేనివి : డిఎం సుధాకర్ రావ్



కంటోన్మెంట్ డిపోలో పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులను సన్మానిస్తున్న డిఎం సుధాకర్ రావ్

**కంటోన్మెంట్,డిసెంబర్ 31 ప్రభాతవార్త:** ఆర్టీసీలో 36 సంవత్సరాల పాటుక్రమశిక్షణతో విధులు నిర్వహించి పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులు సంస్థ మనుగడ కోసం ఎంతో కృషి చేశారని, వారిని ఆదర్శంగా తీసుకొని తోటి ఉద్యోగులు పనిచేయాలని కంటోన్మెంట్ డిపో మేనేజర్ సుధాకర్ రావ్ తెలిపారు. కంటోన్మెంట్ డిపోలో పనిచేస్తున్న కంట్రోలర్ ఆర్.ఎస్.రెడ్డి,డ్రైవర్ సంజీవరెడ్డిలు పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన ప్రసంగిస్తూ ఆర్టీసీలో వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీపతి క్రిష్ణ, ఎం.ఎఫ్. నరేశ్ కుమార్,ఏ.ఎం.ఎఫ్.శివరంజన్, డిపో నాయకులు చక్రవర్తి, నాగేశ్ పటేల్, మాజీ డిపో కార్యదర్శి బి.మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శాలువకప్పి పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

## శబరిమలైకు ఇరుముడితో వెళ్లిన ఎమ్మెల్యే శ్రీగణేష్



తమిళనాడులోని మురుగన్ దేవాలయంలో అయ్యప్ప స్వామి ఇరుముడి ధరించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

**కంటోన్మెంట్,డిసెంబర్ 31 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ అయ్యప్ప మలాధారణ చేసి 41 రోజులు పూర్తైన సందర్భంగా బుధవారం తమిళనాడు రాష్ట్రంలోని తంజావూరు జిల్లా కుంభకోణంలోని స్వామి మలై మురుగన్ దేవాలయంలో అయ్యప్ప స్వామి ఇరుముడిని ధరించి శబరిమలై అయ్యప్ప స్వామి దేవాలయానికి తరలివెళ్లారు.

## యూనివర్సిటీ ఉద్యోగుల ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలి : జెసి



ఓ.యూ ఆర్ట్స్‌కాలేజ్ ఎదుట మాట్లాడుతున్న జేఏసీ నాయకులు

**తార్నాక, డిసెంబర్ 31,ప్రభాతవార్త :** ఉస్మానియా యూనివర్సిటీకి రూ.1000 కోట్ల నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉస్మానియా యూనివర్సిటీ టీచింగ్ అండ్ నాన్‌టీచింగ్ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) కృతజ్ఞతలు తెలిపింది. ఈ మేరకు వారు ఓయూలో బుధవారం జేఏసీ నాయకులు, కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు మాట్లాడుతూ యూనివర్సిటీలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధ్యాపకులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని జేఏసీ ఆవేదన వ్యక్తం చేసింది.గత 25 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కాంట్రాక్ట్, పార్ట్‌టైమ్, టైమ్ స్కేల్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని జేఏసీ డిమాండ్ చేసింది. ముఖ్యంగా కాంట్రాక్ట్ అధ్యాపకులను క్రమబద్ధీకరించడం, వారికి రెగ్యులర్ అధ్యాపకులతో సమానమైన ఉద్యోగ భద్రతతో కూడిన యుజిసి పే స్కేల్ అమలు చేయడం, పార్ట్‌టైమ్ అధ్యాపకులను అసిస్టెంట్ ప్రొఫెసర్ (కాంట్రాక్ట్) పోస్టులకు అప్‌గ్రేడ్ చేయాలని కోరింది.అలాగే ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమాన వేతనాలు అమలు చేయాలని, 2024 ఒకటో తేదీ 9వ నెల తరువాత నియమితులైన యూనివర్సిటీ ఉద్యోగులకు సిపిఎస్ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని డిమాండ్ చేసింది. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో విశ్వవిద్యాలయాల సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇచ్చి పరిష్కారం చూపాలని జేఏసీ విజ్ఞప్తి చేసింది.ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ బోధన, బోధనేతర ఉద్యోగుల జేఏసీ. సభ్యులు డాక్టర్ పరశురాం, డాక్టర్ విజేందర్ రెడ్డి, డాక్టర్ ధర్మ తేజ, డాక్టర్ సోమేశ్వర్ బోనకుర్తి, డాక్టర్ ఆరుట్ల జానకి రెడ్డి, ఎస్ఎల్ పద్మ, ప్రదీప్, డాక్టర్ ఆర్. రవికుమార్, డాక్టర్ ఓ కృష్ణయ్య, డాక్టర్ మోహన్, డాక్టర్ అశోక్ డాక్టర్ విష్ణు భూపతి, డాక్టర్ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు కోసం 116పద్యాలతో బండి శతకం పుస్తకావిష్కరణ

**బేగంపేట డిశంబరు 31,ప్రభాతవార్త**



బండి శతకం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న సర్వేజనా ఫౌండేషన్ చైర్మన్ డా.ఏ.వి.గురవారెడ్డి. తదితరులు.

రోడ్డు ప్రమాదాల నివారణకు నిరంతరం కృషిచేస్తూ వినూత్న రీతిలో ప్రజల్లో చైతన్యం తీసుకువస్తూ ముందుకు సాగుతున్న సర్వేజనా ఫౌండేషన్ నూతన సంవత్సరం సందర్భంగా వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణ కోసం 116శతక పద్యాలతో రచించిన బండి శతకాన్ని సర్వేజనా ఫౌండేషన్ ఛైర్మన్ డా.ఏ.వి. గురవారెడ్డి ఆవిష్కరించారు.బుధవారం బేగంపేట లో ఈ పుస్తకావిష్కరణ చేసారు.ప్రముఖ హాస్య బ్రహ్మ శంకర్ నారాయణ,హెల్మెట్,సీటుబెల్ట్ ధరించకుండా వాహనదారులు వేగంగా వెళ్లడం వల్ల ప్రమాదాలు అనే అంశంపై 116పద్యాలతో సామాజిక సందేశాన్ని అందించే విధంగా రూపొందించిన ఈ పుస్తకం రోడ్డుపై ప్రయాణించే ప్రతి వాహనదారుడికి అందేలా చేస్తామని గురవారెడ్డి తెలియజేసారు.ఈ సందర్భంగా సర్వేజనా ఫౌండేషన్ సీఈఓ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బి.జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ గంభీరమైన అంశాలకు హాస్యం జోడించి మనస్సులను మార్చే ప్రక్రియలో భాగమే పుస్తక రూపమని తెలిపారు .వందలాది మంది వందలాది పద్దతుల్లో చెప్పినప్పటికీ వాహన దారులు ప్రమాదాలకు గురవుతూనే ఉన్నారన్నారు.116పద్య రూపకంగా చెప్తే ప్రజల్లో మార్పువస్తుందనే అశతో ఈ చిన్న ప్రయత్నం అన్నారు.చండీ యాగం లాంటి బండీ యాగాన్ని నిర్వహిస్తున్న గురవారెడ్డి వైద్య రంగంలో ,హాస్య రంగంలో ప్రత్యేకత ఉందని ఈ పుస్తకావిష్కరణ నా జీవితంలో గర్వకారణమైన, సర్వకారణమైన రోజు అని పుస్తక రచయిత హాస్య బ్రహ్మ డాక్టర్ శంకర్ నారాయణ అన్నారు.ఈ కార్యక్రమంలో డా ఆదర్శ్ అన్నపరెడ్డి ,డాక్టర్ కుషాల్,ఫౌండేషన్ ఉపాధ్యక్షులు రాం ఎలమంచలి,ఫౌండేషన్ సీఓఓ ప్రవీణ్,ఎస్ వి పి మెంబర్ రాం మంజేరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



తుకారాంగేట్ ఆర్యవైశ్య సంఘం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మారేడ్‌పల్లి తహశీల్దార్ అసదుల్లాఖాన్

**అడ్డగుట్ట,డిసెంబర్ 31 ప్రభాతవార్త:** అడ్డగుట్ట డివిజన్ లోని ఆర్యవైశ్య సంఘం తుకారాంగేట్ కమిటీ రూపొందించిన నూతన సంవత్సరం క్యాలెండర్‌ను మారేడ్‌పల్లి తహశీల్దార్ ఎండి అసదుల్లాఖాన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పి.సురేశ్,ప్రధాన కార్యదర్శి పొద్దటూరి వెంకటేశ్వర్, తుకారాంగేట్ అధ్యక్షుడు ఎం.శ్రీకాంత్ మాధవ్, నాగబండి శ్రీనివాస్, నర్సింగ్ రావ్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్ శ్రీలత శోబన్‌రెడ్డిని కలిసిన డిసి జ్యోతి



డిప్యూటీ మేయర్ కు పుష్పగుచ్ఛంను అందిస్తున్న తార్నాక నూతన డిప్యూటీ కమిషనర్ జ్యోతి

**తార్నాక,డిసెంబర్ 31 ,ప్రభాతవార్త :** సికింద్రాబాద్ జోన్ పరిధిలోని తార్నాక సర్కిల్‌కు నూతన డిప్యూటీ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన జ్యోతి బుధవారం తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ తార్నాక సర్కిల్ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ముఖ్యంగా పారిశుధ్యం, డ్రైనేజీ, రహదారులు, తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.నూతన డిప్యూటీ కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకొని పారదర్శక పాలన అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. క్షేత్రస్థాయిలో పర్యటనలు నిర్వహిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేస్తామని చెప్పారు.

## ఎగ్జిబిషన్ సొసైటీ స్టాళ్ల కేటాయింపులో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలి

**మంత్రి శ్రీధర్‌బాబుకు ఎగ్జిబిషన్ స్టాల్ బాధితుల కమిటీ నేతలు వినతి**



మంత్రి శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందచేస్తున్న ఎగ్జిబిషన్ స్టాల్స్ బాధితులు

**ముషీరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** ఎగ్జిబిషన్ సొసైటీ స్టాళ్ల కేటాయింపులో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలని ఎగ్జిబిషన్ స్టాల్ బాధితుల కమిటీ కన్వీనర్ సయ్యద్ అబ్రార్, తెలంగాణ జనసమితి గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్‌లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం వారు మంత్రి శ్రీధర్‌బాబును కలసి వినతి పత్రం అందచేసి, ఎగ్జిబిషన్ సొసైటీలో జరుగుతున్న అక్రమాలను వివరించారు. సొసైటీ యాజమాన్యం ఏకపక్షంగా తమ ఇష్టారాజ్యంగా తమకు అనుకూలమైన వ్యక్తులకు వందల సంఖ్యలో స్టాళ్లను కేటాయించి, నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ అక్రమాలు, అవకతవకలపై మంత్రి స్పందించాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి, చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి కోశాధికారి బి.సురేష్‌కుమార్, నాయకులు కన్నయ్య పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ



కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న సగర సంఘం సభ్యులు

**కూకట్‌పల్లి, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులకు నిరసనగా జగద్గిరిగుట్ట యువజన సంఘం అద్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ, కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఆల్విన్ కాలనీ సమీపంలోని శిరిడి హిల్స్ సగర సంఘం కార్యాలయం నుండి మొదలైన కొవ్వొత్తుల ప్రదర్శన ర్యాలీ ఆల్విన్ కాలనీ మీదుగా జగద్గిరిగుట్ట బస్టాండ్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున సగర యువజన సంఘం, సగర మహిళా సంఘం, ప్రధాన సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని దేశాలతో స్నేహ బంధాన్ని కలుపుకునే భారత దేశాన్ని ప్రతి దేశం ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బంగ్లాదేశ్‌లో ఉన్న భారతీయుల పట్ల ఒక వర్గం వారు విచక్షణ రహితంగా దాడులు చేసి హత్యలు చేయడం ఇళ్లను ధ్వంసం చేయడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులను ప్రతి భారతీయుడు వ్యతిరేకించి ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాన సంఘం, మహిళా సంఘం వారికి యువజన సంఘం వారు ప్రత్యేక దన్యవాదాలు తెలియజేశారు.

## మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ముందుంటుంది : బండి రమేష్



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బండి రమేష్

**కెపిహెచ్‌బి కాలనీ, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ మైనార్టీల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తోందని టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ పేర్కొన్నారు. మైనారిటీ నాయకులు సలీం, మోసిన్ ఏర్పాటు చేసిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయం హేమదుర్గ భవన్ లో స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ నిర్వాకులను అభినందించారు. నూతన సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయ్యేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము మనోజ్, మస్తాన్ రెడ్డి, గోపాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీశ్ రావుని కలిసిన శంభీపూర్ క్రిష్ణ



హరీశ్ రావుని శాలువాతో సత్కరిస్తున్న శంభీపూర్ క్రిష్ణ

**దుండిగల్, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ శాసనసభ ఉప ఫ్లోర్ లీడర్‌గా నియమితులైన మాజీ మంత్రి హరీశ్ రావుని వారి నివాసంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ కలిసి పూలబోకె ఇచ్చి శాలువాతో సత్కరించారు. అనంతరం అడ్వాన్స్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాఘవేందర్ గౌడ్, తాజా మాజీ కౌన్సిలర్ విష్ణు వర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆకుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ డిసిసి పునర్వ్యవస్థీకరణ...ఆన్‌లైన్ దరఖాస్తు పోర్టల్ ప్రారంభం



సమావేశంలో పాల్గొన్న హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు మహ్మద్ జావిద్,సుబ్రహ్మణ్యం,హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఖలీద్ సైపుల్లా

**చార్మినార్,డిసెంబరు 31 ప్రభాతవార్త :** హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి (డిసిసి)కి కొత్తగా 45 మంది సభ్యులతో కూడిన నిర్మాణాన్ని ప్రకటించిందని,ఆసక్తి ఉన్న అభ్యర్ధుల కోసం ఆన్‌లైన్ ధరఖాస్తు ప్రక్రియను కూడ ప్రారంభించామని హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు సయ్యద్ ఖాలీద్ సైపుల్లా తెలిపారు.బుధవారం జరిగిన సమావేశంలో ఆయనతో పాటు హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి పరిశీలకులు మహ్మద్ జావిద్,సుబ్రహ్మణ్యంలు పాల్గొన్నారు..ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ విలువలకు కటుబడి,అంకిత భావతంతో పని చేసే వారిని కోరుకుంటున్నామని తెలిపారు. హైదరాబాద్ జిల్లాలోని చార్మినార్,బహదూర్‌పుర, చాంద్రాయణగుట్ట,యాకుత్‌పుర,మలక్‌పేట్ నియోజకవర్గాలలో ఒకటి కోశాధికారి,ఐదు ప్రతినిధులు,పది ఉపాధ్యక్షులు,తొమ్మిది కార్యదర్శులు,15 మంది కార్య నిర్వాహక కమిటి సభ్యులు ఉంటారని ఆయన తెలియజేశారు.కోర్ కమిటితో పాటు 44 మంది డివిజన్ అధ్యక్షులను కూడ నియమించనున్నామని ఆయన తెలిపారు.ఎంపిక ప్రక్రియను సులభతరం చేయటానికి, ఎక్కువ మంది పాల్గొనేలా చేయటానికి ఆన్‌లైన్ ధరాఖాస్తు పోర్టల్‌ను ప్రారంభించామని ఆయన తెలియజేశారు. ధరఖాస్తులు హెచ్‌టిటిపిఎస్:// జాయిన్ హైదరాబాద్ కాంగెస్. ఇన్/డిసిసికి జనవరి నాలుగువ తేదీ లోగా కార్యకర్తలు ధరఖాస్తులు చేయాలని ఆయన కోరారు.జిల్లా కాంగ్రెస్ కమిటి పరిశీలకులు మహ్మద్ జావిద్,సుబ్రహ్మణ్యంలు మాట్లాడుతూ డిసిసి పునర్వ్యవస్థీకరణలో మహిళలతో పాటు అన్ని వర్గాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వవలసిన అవసరం ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బహదూర్‌పుర, చార్మినార్, యాకుత్ పుర, చాంద్రాయణగుట్ట నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీల ఇంఛార్జిలు పులిపాటి రాజేష్ కుమార్,ముజీబుల్లా షరీఫ్,కె.రవిరాజ్,బోయ నరేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రౌడీలు చట్టవిరుద్ధ పనులకు దూరంగా ఉండండి



స్టేషన్లో రౌడీలకు మార్గదర్శనం చేస్తున్న ఇన్‌స్పెక్టర్ సీతయ్య

**చాంద్రాయణగుట్ట, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** రౌడీషీటర్లు చట్ట విరుద్ధమైన నేరాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని ఫలక్‌నుమా ఇన్‌స్పెక్టర్ ఎ.సీతయ్య హెచ్చరించారు. బుధవారం స్టేషన్ ఆవరణలో రౌడీషీటర్లకు మార్గదర్శనం చేశారు. నిరంతరం మంచి ప్రవర్తనతో మెలగాలని హితవు పలికారు. నూతన సంవత్సరం సందర్భంగా ఎలాంటి నేరాలకు పాల్పడినా, వివాదాలలో తలదూర్చినా కేసులు తప్పవన్నారు. చట్టాలను ఉల్లంఘిస్తే పీడీయాక్ట్ నమోదు చేస్తామన్నారు. నేరాలకు దూరంగా ఉంటూ బుద్ధిగా మసలుకొని, తమ కుటుంబాలకు ఆసరాగా నిలవాలని సూచించారు. ప్రతి రోజూ పగలు, రాత్రి వారు చేస్తున్న పనుల గురించి ఆరా తీశారు. రౌడీల ప్రతి కదిలకపై పోలీసుల నిఘా ఉంటుందన్నారు. ఈ కౌన్సిలింగ్‌లో స్టేషన్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముంపు సమస్యపై జెడ్సీతో కార్పొరేటర్ భాగ్యలక్ష్మి భేటి



**చాంద్రాయణగుట్ట, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** గౌలిపురా డివిజన్‌లోని ముంపు ప్రాంత ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆ డివిజన్ కార్పొరేటర్ ఆలె భాగ్యలక్ష్మి జీహెచ్ఎంసి చార్మి నార్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్‌రెడ్డిని కోరారు. బుధవారం నిర్కిపూల్ బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ ఆలె జితేంద్ర, ఇఇ దేవందర్, కన్సెల్టెన్సీ ప్రతిని ధులతో కలిసి జెడ్సీతో సమావేశమైయ్యారు. ఛత్రినాక, హను మాన్‌నగర్, పటేల్‌నగర్, అచ్చయ్యనగర్ తదితర బస్తీలు వరాకాలంలో వరదతో సతమతమవుతున్నాయని వివరించారు. ముంపు సమస్యపై జోనల్ కమిషనర్ నియమించిన ప్రత్యేక కన్సల్టెన్సీ ఇచ్చిన నివేదిక ప్రకారం రూపొందించిన డీపీఎర్‌తో జోనల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. ఇందుకు అవసరమైయిన బడ్జెట్ ఆమోదానికి ఫైల్‌ను కమిషనర్‌కు పంపించాలని నిర్ణయించారు. సుధీర్ఘకాల సమస్య కొల్కి వస్తున్నందుకు కార్పొరేటర్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఇఇ దేవేందర్, ఎఇ తేజోవంత్, ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## హార్ట్ టూ హెల్ప్ ట్రస్ట్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**నిజాంపేట్, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ రూపొందించిన 2026 నూతన క్యాలెండర్‌ను బుధవారం విద్యుత్ సౌద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీ.సంపత్ కుమార్ డైరెక్టర్, గ్రిడ్ ట్రాన్స్మిషన్ మేనేజ్మెంట్ డి. లలిత వినోద్ డైరెక్టర్ ప్రాజెక్ట్, వి.శ్రీనివాసులు డైరెక్టర్ ఫైనాన్స్ కమర్షియల్, హెచ్‌ఆర్‌డి ట్రాన్స్కో విద్యుత్ శాఖ వారి చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ మాట్లాడుతూ ట్రస్టు నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాల గురించి డైరెక్టర్స్‌కి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ 1535 రాష్ట్ర అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, డిఈ మురళీకృష్ణ, కంపెనీ సెక్రటరీ రవివర్మ, ఇఇ రాము, సూపర్డెంట్ ఇంజనీర్ కన్నబాబు పాల్గొన్నారు.

## యూనిటీ ఇన్ డైవర్సిటీ కార్యక్రమం

**జీడిమెట్ల, డిసెంబర్ 31, ప్రభాతవార్త**

టీవీఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ నందు టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టీ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం యూనిటీ ఇన్ డైవర్సిటీ (భిన్నత్వంలో ఏకత్వం) అని తెలియజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వంశీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో 1వ, 2వ, 3వ తరగతి విద్యార్థులు భారతీయత కళావైభవాన్ని ప్రదర్శించినా తీరు, వేషధారణలో భారతదేశంలోని రాష్ట్రాలు వారి వారి ప్రాంతీయ వేషధారణలో గొప్పతనాన్ని గురించి ఏక పాత్ర అభినయం ద్వారా విభిన్న ప్రాంతీయ భావాలను తెలియడం గమనార్హం అని కొనియాడారు. తరగతి టీచర్స్ తీసుకున్న శ్రద్ధ చిన్నారులకు దేశభక్తిని, ఐకమత్యాన్ని నేర్పించిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. 1వ తరగతి నుండి10 వ తరగతి విద్యార్థిని విద్యార్థుల వరకు "పాట్ లక్" లంచ్ ఏర్పాటు చేసి ఐకమత్యాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో టీవీఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ డైరెక్టర్ టీ అరుణ కుమారి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి, ప్రిన్సిపల్ జయరాజ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బస్తి దవాఖానాను సందర్శించిన ఎమ్మెల్యే ముఠా గోపాల్



బస్తి దవాఖానాను సందర్శించి వివరాలు అడిగితెలుసుకుంటున్న ముషీరాబాద్ శాసనసభ్యుడు ముఠా గోపాల్

**చిక్కడపల్లి డిసెంబర్ 31 ( ప్రభాతవార్త ) :** గాంధీనగర్ డివిజన్ లోని బస్తి దవాఖానాను సందర్శించి బుధవారం ముషీరాబాద్ శాసనసభ్యుడు ముఠా గోపాల్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట బి ఆర్ ఎస్ యువత నేత ముఠా జయసింహ, సీనియర్ నేత ముఠా నరేష్, డివిజన్ పార్టీ అధ్యక్షుడు ఎం.రాకేష్ తదితరులున్నారు. ఈ సందర్భంగా సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు. సీనియర్ నేతలు పున్న సత్యనారాయణ , ఆకుల శ్రీనివాస్, ఎర్రం శ్రీనివాస్ గుప్త, జి వెంకటేష్, బత్తుల కిరణ్ కుమార్, సంతోష్, నర్మెట శ్రీహరి,రచ్చ నరేష్,కుమార్ స్వామి,మల్యాల గోవర్ధన్, విజయ్,చందు,నరసయ్య, పాండు,సాయి చాణిక్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ఆపిన పెన్షన్‌ను వడ్డీ చెల్లింపుకు ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల

**- తమ పోరాట ఫలితం : జెంసి చైర్మన్ లక్ష్మయ్య**

**చిక్కడపల్లి డిసెంబర్ 31 ( ప్రభాతవార్త ) :** గత ప్రభుత్వ కాలంలో "కోవిడ్ 19" సందర్భంగా పెన్షనర్లకు మార్చ్ 2020 నెల నుండి మే 20207 వరకు పెన్షన్ నుండి కొంత శాతం మినహాయించి చెల్లించిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్స్ జె.ఎ.సి. కోర్టు ద్వారా ఆపించి జూన్ నెల నుండి ఆపిన మొత్తాన్ని వాయిదా పద్దతిలో ప్రభుత్వం స్పందించి తిరిగి ఇప్పించుకోవడం జరిగిందని జె.ఎ.సి. చైర్మన్ కె. లక్ష్మయ్య, సెక్రెటరీ జనరల్ తులసి సత్య నారాయణ అన్నారు. ఈ మేరకు బుధవారం నిధులు విడుదలకు మెమో జారీచేయడం జరిగిందన్నారు. కోవిడ్ సమయంలో ఆపిన కాలానికి వడ్డీ చెల్లించాలని న్యాయస్థానం 6 వడ్డీతో చెల్లించాలని తీర్పునివ్వడం జరిగిందని, తాము ప్రభుత్వంపై ఒత్తిడి మేరకు ఆర్థిక శాఖ మెమో జారీచేసింది, 6 వడ్డీని సర్వీసు పెన్షనర్లకు, ఫ్యామిలీ పెన్షనర్లకు చెల్లించాలని ఉత్తర్వులిస్తూ నిధులు విడుదల చేసిందని అన్నారు. నిధులు విడుదలకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.


VAARTHA CLASSIFIEDS

**LOST**

★ I, Konda Kaveri D/o Konda Srinivas R/o H.No. 1-3-379/SRT-113, Jawahar Nagar, Musheerabad, Hyd. T.S. while shifting my House from Ashok Nagar to Jawahar Nagar I lost my Passport No. V5835246. If found Plz Cont: **9603219848.**

**CHANGE OF NAME**

★ I, Andugula Suresh Kumar S/o. A. Pradeep Kumar R/o. Warasiguda, Sec'bad, TS. Changed My Name as **"SHAIK IRFAN"** S/o. A. Pradeep Kumar.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ**

నిట్ నం.55. పనిపేరు : GHMC రాజేంద్రనగర్ సర్కిల్-11లో రోడ్డు యొక్క వెడల్పు మరియు CC ఫ్లోరింగ్, మెట్ల యొక్క నిర్మాణం, CC రోడ్డు వేయుట యొక్క 34 నం. పనుల కొరకు. అంచనా మొత్తం/ECV: రూ.269.75 లక్షలు. డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది, సమయం, తేది: 05.01.2026 మ.2.30.గం. వద్ద. బిడ్ స్వీకరణకు చివరి తేది, సమయం : తేది: 08.01.2026 మ.2.45గం. వద్ద. EE/SE పేరు, చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, రాజేంద్రనగర్ డివిజన్ నం.11. GHMC. సెల్ నం: 9989930608. ఇ-మెయిల్ id-eec11.ghmc2@gmail.com.

సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-XI, (RJNR), GHMC.

**DIPR.NO. 12826-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 31.12.2025**

**IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: SECUNDERABAD O.S.No. 1039 OF 2025**

Between:
**R. Sita Rama Rao,**
S/o late R. Radha Krishna Murthy, Occ: Business, aged about 46 years, R/o Plot No.6, LIC officers Colony, Sikh Village, Secunderabad. **...Plaintiff**

And

**1. The Sub-Registrar,** Marredpally, Hyderabad
**2. All Concerned. ...Defendants**

Take notice that the above suit is filed for declaration to declare the original sale deed dt.22-10-1983 vide document bearing No.2029/1983, as lost document and consequently to declare the certified copy of sale deed dt.22-10-1983 vide document bearing No.2029/1983 applied under application S.S. No. 2344/CC.No.2325, dt. 22-8-2025 is treated as original document. The above case is posted to **dt. 29-1-2026 at 10-30 am** and if any person or persons having any objection may appear in person or through an advocate failing which the case will be heard and decided exparte.

(By order of the Court)
**Sd/- M/s G.B.S.S. Papa Rao & Mrs. J. Hymavalli Advocates**
Flat No.202, Sree Chalapathi Heights, Indrapastha Colony, Bagh Amberpet, Hyderabad-13.
**Cell: 9391320436**
**Email:paparaolawyer@yahoo.co.in**

**IN THE COURT OF THE HON'BLE III ADDL DIST JUDGE MM DIST, AT: KUKATPALLY O.S No.78 OF 2025**

**Between**
Smt. Moturi Jhansi Lakshmi & Others **...Plaintiffs**
**And**
Tahsildar, Kukatpally Mandal & Others **...Defendants**

To,
ALL CONCERNED **....Defendant No. 3**

That the above named Plaintiffs have filed the above Suit seeking permission of the Hon'ble Court to declare Plaintiffs are the Legal Heirs of Late M. Mohan Rao to succeed hisEstatei.e., Suit Schedule 'A' & 'B' Properties.
(A). All that House No. 2-23-259 constructed on Plot No. 393 Adm 201.66 Sq Yds or 168.60 Sq Mts in Sy No. 161 situated at HMT Sathavahana Nagar, Tirumalagiri, Kukatpally Village & Mandal, MM Dist and bounded by North : Plot No. 392, South : Plot No. 394, East : 33' Wide Road, West : Plot No. 388 (Suit Schedule 'A' Property).
(B). All that Plot No. 936 Adm 400 Sq Yds or 334.40 Sq Mts in Sy No. 330 situated at Ameenpur Village and Mandal (Erstwhile Patancheru Mandal), Sanga Reddy Dist and bounded by North : 60' Wide Road, South : Plot No. 947, East: Plot No. 937, West: Plot No. 935 (Suit Schedule 'B' Property).
The above said case is posted on 03-02-2026 for the objections and claims of all the concerned to appear before the above said Court on 03-02-2026at 10.30 a.m and to submit their objections/claims if any to the Hon'ble III Addl Dist Judge, MM Dist at Kukatpally. If no objection received, the Hon'ble Court will pass the Order as per law.

**(By Order of the Court)**
**(U. Venkateswara Rao)**
Advocate,
Plot No. 813, Vivekananda Nagar, Kukatpally, Hyderabad - 72
**Cell: +919848024373**

## తెలంగాణ వంజరి సంఘం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

**తార్నాక, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** తార్నాకలోని రాష్ట్ర వంజరి భవన్ లో సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కాలేరు నరేందర్, ప్రధాన కార్యదర్శి కాందారి వెంకటేశం, కోశాధికారి కాలేరు అమరేందర్ సలహా దారులు బానుక ఆంజనేయులు ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ బాబా అర్జున్ సత్యం రాజు నాగరాజు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ

**సైదాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆవిష్కరించారు. చంపాపేటలోని లక్ష్మి కన్వెన్షన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ సభాధ్యక్షతన జరిగిన ఆత్మీయ సమావేశం, క్యాలెండర్ ఆవిష్కరణకు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యులు సేవా కార్యక్రమాలలో ముందంజలో ఉంటారని, అయితే రాజకీయంగా కూడా ముందుకు రావాలని, వారికి తాను అండగా ఉంటానని అన్నారు. ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు తమ ఐఖ్యతను చాటుతూ రాజకీయంగా ముందంజ వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి కొండ్లె మల్లికార్జున్, కార్యనిర్వాహక కార్యదర్శి రేణుకుంట్ల గణేష్ గుప్త, కార్యదర్శి కాచం సత్యనారాయణ, మహిళా అధ్యక్షురాలు ఉప్పల శారద, కార్యనిర్వాహక కార్యదర్శి సామ్రాజ్యలక్ష్మి, పొలిటికల్ కమిటీ ఛైర్మన్ చింతల రవికుమార్, రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హజారుద్దీన్‌ను సన్మానించిన మహమ్మద్



**ఎల్.బి.నగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్‌ను రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం నాయకుడు ఎస్కె.మహమ్మద్ బుధవారం కలిశారు. మంత్రిని శాలువాతో సన్మానించి పుష్పగుచ్చాన్ని అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో జరగనున్న గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికలలో పోటీ చేసే అవకాశాన్ని కల్పించాలని ఈ సందర్భంగా మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు మహమ్మద్ తెలిపారు. మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా నిబద్ధతతో పని చేస్తున్నామని మంత్రికి వివరించారు. పార్టీ కోసం పనిచేసే నిజమైన కార్యకర్తలకు కార్పొరేటర్ గా పోటీ చేసే అవకాశం కల్పించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశ్వక్, ఫయాజ్, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## అయ్యప్పస్వామి భక్తులకు అన్నప్రసాదం వితరణ



ఉపేందర్‌గుప్తకు జ్ఞాపికను అందజేస్తున్న శ్రీనివాస్‌గుప్తా

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** అయ్యప్పస్వామి అన్నప్రసాదం వితరణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మొగుళ్ళపల్లి యువసేన ఆధ్వర్యంలో కొత్తపేట డివిజన్ నాగేశ్వర రావు కాలనీలోని ద్యాసఆంజనేయస్వామి ఆలయం ప్రాంగణంలో సెంట్రల్ సెన్సార్‌బోర్డ్ మెంబర్, తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి డాక్టర్ మొగుళ్ళపల్లి ఉపేందర్‌గుప్త గురుస్వామి (27వ మాలాధారణ) అయ్యప్ప స్వాములకు నిత్యఅన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. బుధవారం నిర్వహించిన ఇరుముడి కార్యక్రమంలో శ్రీనివాస్‌గుప్తా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తి, నియమ నిష్ఠలతో కూడిన అయ్యప్ప స్వామి మండల దీక్షలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందిస్తాయన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు యువతను సన్మార్గంలో నడిపించేందుకు దోహదపడతాయని తెలిపారు. సందర్భంగా జరిగిన అన్నప్రసాద వితరణలో పాల్గొని అయ్యప్ప స్వామి భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో పాస్టర్లకు దుస్తులు పంపిణీ



పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పార్టీ నేతలు

**ఉప్పల్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్‌లకు చెందిన పలువురు పాస్టర్లకు క్రిస్మస్ సందర్భంగా బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సమాజ సేవలో ముందుండే పాస్టర్లు ప్రజల మధ్య ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరికి తన వంతు చేయూత అందిస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలు డివిజన్‌లకు చెందిన ప్రతినిధులతో కలిసి దుస్తులు పంపిణీ చేశారు. అంతకు ముందు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నేతలు, క్రైస్తవ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# మదర్ డెయిరీ ప్రయాణం ఎటువైపు



మదర్ డెయిరీ ప్రధాన గేట్




మదర్ డెయిరీ ప్లాంటు

**-పెరుగుతున్న అప్పులు... తగ్గిన పాల సేకరణ**
**-ఎన్‌డీడీబీతో ఒప్పందం జరిగేనా...**
**రైతులు, ఉద్యోగులు గట్టెక్కేనా**

**హయత్ నగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త :** ఒకప్పుడు రైతులకు, ఉద్యోగులకు బోనస్ లు అందిస్తూ లాభాల బాటలో కొనసాగిన నార్ముల్ మదర్ డెయిరీ పీకల లోతు నష్టాలలో కూరుకు పోయింది. పరిస్థితులకు అనుకూలంగా పాలక వర్గ సరయిన నిర్ణయాలు తీసుకోక పోవడం, రాజకీయ జోక్యం, ఉద్యోగుల వేతనాల భారం ప్రస్తుత దుస్థితికి కారణం. పదేళ్ల క్రితం వరకు సంస్థ లాభాల్లో కొనసాగింది. పాల సేకరణ బాగానే ఉన్నా... మార్కెట్ లో నెలకొన్న పోటీ కారణంగా పాల విక్రయాలను పెంచుకోక పోవడం వంటివి నష్టాలకు కారణమనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్ డీ డీ బీ ఒప్పందంతో లాభమా.. నష్టమా నష్టాల నుండి బయట పడేందుకు మదర్ డెయిరీ ఎన్ డీ డీ బీ తో ఒప్పందం చేసుకోనున్నట్లు చెర్మన్ మధు సూదన్ రెడ్డి కొంతకాలంగా చెబుతున్నారు. అయితే ఈ ఒప్పందం వల్ల పాడి రైతులకు మేలు జరిగేలా కన్పిస్తున్నా ఉద్యోగులకు మాత్రం నష్టం వాటిల్లే ప్రమ్నాద ఉంది. సుమారుగా లక్ష లీటర్ల పాలను సంస్థ సేకరించి ఇస్తే లీటరకు 6.50 రూపాయలు చెల్లిచ్చేలా ఒప్పందం కుదిరినట్లు సమాచారం. ఆ పూర్తి డబ్బులు ఉద్యోగుల వేతనాలకే సరి పోతాయి. మరి బ్యాంకులకు వడ్డీ చెల్లించడం, ఇతర నిర్వహణ ఎలా సాధ్యమనే అంశంపై పాలకవర్గం వద్ద సమాధానాలు లేవు. బ్యాంకు రుణం ఇవ్వడానికి అంగీకరిస్తేనే ఎన్ డీ డీ బీ ఒప్పందం జరిగే అవకాశాలున్నాయి. అయితే గతంలో తప్పుడు నివేదికలు ఇచ్చిన కారణంగా ప్రస్తుతం రుణం ఇవ్వడానికి బ్యాంకు అధికారులు కొర్రీలు పెడుతున్నట్లు సమాచారం. 40 వేలకు పడిపోయిన పాల సేకరనాలుగు నెలలుగా బిల్లులు రాకపోవడంతో పాడి రైతులు మదర్ డెయిరీకి పాలు పోయడానికి వెనుకంజ వేస్తున్నారు. కొంత మేర సంస్థకు పోస్తూ మిగతావి ఇతర డెయిరీలకు పోస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో సీజన్లో లక్ష లీటర్ల పాలు సేకరించగా ప్రస్తుత సీజన్లో అది కేవలం 40 వేలకు పడిపోయింది. పాలక వర్గం స్పందించి బిల్లులు వెంటనే చెల్లించని పక్షంలో సేకరణ మరింతగా తగ్గే అవకాశం ఉంది. చైర్మన్ మార్పు దిశగా పావులు కదుపుతున్న సభ్యులుఎన్ డీ డీ బీ తో ఒప్పందం ఆలస్యం అవడం, బిల్లుల కోసం రైతులు ఆందోళనకు దిగడంతో చైర్మన్ రాజీనామా చేయాలని పాలక వర్గ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమక్షంలో చర్చలు జరిగినట్లు సమాచారం. చైర్మన్ తనకు వారం పాటు సమయం ఇవ్వాలని కోరగా... అందుకు పాలకవర్గ సభ్యులు ఒప్పుకోలేదని తెలిసింది. ఒకటవ తేదీ పాల బిల్లులు చెలించకుంటే రైతుల నుండి ఇబ్బందులు ఉంటాయాని చైర్మన్ మధుసూదన్ రెడ్డి రాజీనామా చేసి తనకు చైర్మన్ గా అవకాశం ఇస్తే రైతుల పాల బిల్లుల చెల్లింపు కోసం 10 కోట్ల రూపాయలను విడతల వారిగా అందించేందుకు ఒక సభ్యుడు ముందుకు వచ్చారని విశ్వసనీయ సమాచారం. ఈ క్రమంలో బుధవారం ప్రతేక సమావేశ నిర్వహణకు యత్నించగా ఎమ్మెల్యే, చైర్మన్ హాజరు కాకపోవడంతో పరిస్థితి మళ్ళీ మొదటికి వచ్చింది. ఇలానే ఉంటే త్వరలోనే బ్యాంకు అధికారులు సంస్థకు తాళం వేయడం ఖాయమన్న అభిప్రాయాలు విన్పిస్తున్నాయి. అదే జరిగితే సంస్థలో ప్రత్యక్షంగా పనిచేస్తున్న దాదాపు 500 మంది కార్మికులు, వారిపై ఆధార పడిన 5000 మంది కుటుంబ సభ్యులు రోడ్డున పదే ప్రమాదం ఉంది. వెయ్యి కోట్లకు పైగా ఆస్తులున్న సంస్థను ప్రభ్నుత్వ స్వాద్నీన చేసుకుని తమకు న్యాయం చీయాలనీ రైతులు, ఉద్యోగులు కోరుతున్నారు.

## తమ ఐఖ్యతకు భయపడే కార్పొరేటర్ అనవసర విమర్శలు : బిఆర్ఎస్



విలేకరులతో మాట్లాడుతున్న రవి ముదిరాజ్

**సైదాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త:** చంపాపేట బిఆర్ఎస్ నాయకులు ఎలాంటి విభేధాలు లేకుండా ఏకతాటిపై అందరు కలిసి కట్టుగా పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ ప్రజల్లోకి వెళుతుండడంతో చూసి భయపడుతున్న స్థానిక కార్పొరేటర్ తమపై అనసరంగా కించపర్చేలా మాట్లాడుతున్నారని ఎల్‌బినగర్ యూత్ వింగ్ అధ్యక్షుడు రవి ముదిరాజ్, చంపాపేట డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజిరెడ్డి, డివిజన్ యువజన విభాగం అధ్యక్షుడు గండికోట శ్రీనాథ్, సీనియర్ నాయకులు బొక్క సదానంద రెడ్డి, అంజిరెడ్డి, గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి, మాజీ డివిజన్ అధ్యక్షుడు చీర శ్రీనివాస్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు రోజారెడ్డిలు అన్నారు. కార్పొరేటర్‌గా పోటీ చేయాలనుకుంటున్న నాయకులు బుధవారం విలేకరులతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తాత్కాలికంగా ఖర్చుల కోసం తమ స్వంత డబ్బును కొంత జమ చేసుకుని పార్టీ కోసం పనిచేస్తుంటే స్థానిక కార్పొరేటర్, ఇది చూసి ఓర్వలేక భయపడి తమపై కించపర్చేలా, సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇండ్లు, అపార్ట్‌మెంట్స్, కాంట్రాక్టర్ల దగ్గర తాము వసూలు చేయడం లేదని, తమ స్వంత డబ్బును పార్టీ కోసం ఖర్చు పెడుతున్న విషయాన్ని కార్పొరేటర్ గుర్తించాలన్నారు. తమలో టికెట్ ఎవరికి ఇచ్చినా ఐకమత్యంగా పనిచేసి బిఆర్ఎస్‌ను గెలిపించుకుంటామని వారు స్పష్టం చేశారు. చంపాపేటలో వివిఎంఆర్ టాక్స్‌ను వసూలు చేస్తున్నారని వారు ఆరోపించారు. మంచికి మారుపేరుగా, నీతి నిజాయితీ కలిగిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చేసిన, చేస్తున్న అభివృద్ధే బిఆర్ఎస్‌ను కార్పొరేటర్ ఎన్నికల్లో గెలిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బీసుకుంట్ల సతీష్‌గౌడ్, సిహెచ్ యాదిరెడ్డి, కొత్తపేట ప్రభాకర్, బోదు కనకేష్, జి.శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం



కమిషనర్ కు వినతిపత్రం అందజేస్తున్న అరుణసురేందర్‌యాదవ్

**ఎల్.బి.నగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**
ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన ధ్యేయం అని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్ పేర్కొన్నారు. పరిపాలన ప్రజల ముంగిటకు తీసుకురావాలన్న సంకల్పంతో జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్‌పాటిల్‌ను కలిసి ఆమె వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సందర్భంగా వారు మాట్లాడుతూ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించావని తెలిపారు. పెద్దఅంబర్‌పేటలో ఏర్పాటు చేసే సర్కిల్ కార్యాలయానికి వెళ్లాలంటే నాగోల్, తట్టిఅన్నారం, బండ్లగూడ, చైతన్యపురి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారని తెలిపారు. వృద్ధులు, మహిళలు, ఉద్యోగులు అంత దూరం రావడానికి తీవ్ర అవస్థలు పడాల్సి వస్తుంది అన్నారు. నాగోల్ డివిజన్‌కు కేంద్రంగా ఉన్న తట్టిఅన్నారం ప్రాంతానికి సర్కిల్ కార్యాలయాన్ని మార్చితే, పరిపాలన సులభం అవుతుందన్నారు. ప్రజల అవసరాలు సమస్యను గుర్తించి ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. డివిజన్ లో పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా ఇప్పటికే ప్రారంభమై మధ్యలో నిలిచిపోయిన సీసీ రోడ్ల పనులకు వెంటనే నిధులు విడుదల చేసి, గడువు నిర్ణయించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై జోనల్ కమిషనర్ హేమంత్‌కేశవ్‌పాటిల్ సానుకూలంగా స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని, పెండింగ్ పనులపై సమీక్ష చేసి పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## బడంగ్‌పేట్ సర్కిల్‌లో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌ను పరిశీలించిన శంషాబాద్ జోనల్ కమిషనర్



బడంగ్‌పేట్ డిసి త్రిల్లేశ్వర్‌రావుతో కలిసి స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌ను పరిశీలిస్తున్న జిహెచ్ఎంసి శంషాబాద్ జోనల్ కమీషనర్ చంద్రకళ

**సరూర్‌నగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:** బడంగ్‌పేట్ సర్కిల్-16 పరిధిలోని డివిజన్లలో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌ను బుధవారం జిహెచ్ఎంసి శంషాబాద్ జోనల్ కమీషనర్ (జడ్‌సి) కె.చంద్రకళ పరిశీలించారు. జోనల్ కమీషనర్ ఆదేశాల మేరకు స్థానిక బడంగ్‌పేట్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ (డిసి) టిఎస్‌వివిఎన్ త్రిల్లేశ్వర్‌రావు ఆధ్వర్యంలో గత మూడు రోజుల నుండి అన్ని డివిజన్లలో విస్తృతంగా స్పెషల్ సానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం జడ్‌సి చంద్రకళ బడంగ్‌పేట్ సర్కిల్ పరిధిలోని బడంగ్‌పేట్ శివసాయినగర్ మెయిన్ రోడ్డు, మీర్‌పేట్ మంత్రాల చెరువు సమీపంలోని జిల్లెలగూడ మిథిలానగర్ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. డిసి త్రిల్లేశ్వర్‌రావుతో కలిసి ఆమె సానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌ను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పారిశుధ్యం విషయంలో పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ డిఇఇలు అభినవ్‌కుమార్, పి.వెంకన్న, అసిస్టెంట్ కమీషనర్ సంరెడ్డి నాగేందర్‌రెడ్డి, ఎఇలు హారీష్, జోత్స్న, గంగా ప్రసాద్, మేనేజర్లు శ్రీధర్‌రెడ్డి, స్వప్న, సీనియర్ అసిస్టెంట్ వి.యాదగిరి, జూనియర్ అసిస్టెంట్ ఎం.నర్సింహలతో పాటు వార్డు ఆఫీసర్లు, జవాన్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## విశ్వకర్మ, విశ్వ బ్రాహ్మణ సంఘం కమిటీ ప్రమాణ స్వీకారం, క్యాలెండర్ ఆవిష్కరణ



నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం నాయకులు

**సరూర్‌నగర్, డిసెంబర్ 31 ప్రభాతవార్త:**
బడంగ్‌పేట్ సర్కిల్‌లోని జిల్లెలగూడలో బుధవారం మహేశ్వరం నియోజకవర్గ విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకారం, 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా హాజరైన ముఖ్య అతిథులు తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు వేములవాడ మదన్‌మోహనచారి తదితరుల సమక్షంలో మహేశ్వరం నియోజకవర్గ నూతన కమిటీ అధ్యక్షుడు రాయపల్లి కృష్ణమాచారి తదితరులు, యువజన అధ్యక్షునిగా చెన్నోజు జగదీశ్వరాచారి తదితరులు తమ కార్యవర్గాలతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ముఖ్య అతిథి పలువురితో కలిసి సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాళ్ళబండి విష్ణుచారి, పులిగిల్ల శ్రీనివాసచారి, పెద్దకొలిమి బ్రహ్మచారి, లెంకోజు యాదగిరిచారి, నాగోజు రామాచారి, నాగోజు రామాచారి, పగిడోజు వెంకటాచారిలతో పాటు మీర్‌పేట్ మాజీ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ రాధిక గుప్తాకు కాంగ్రెస్ కార్పొరేటర్ల సత్కారం



జోనల్ కమిషనర్ రాధికగుప్తాను సత్కరిస్తున్న కార్పొరేటర్లు ఎం.రజితరెడ్డి, శ్రీదేవి, స్వర్ణరాజు తదితరులు

**ఉప్పల్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** ఉప్పల్ జోనల్ కమిషనర్‌గా నియమితులైన రాధిక గుప్తాను బుధవారం పలువురు కాంగ్రెస్ కార్పొరేటర్లు కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఉప్పల్, చర్లపలి, కాప్రా డివిజన్ కార్పొరేటర్లు మందముల రజితరెడ్డి, బొంతు శ్రీదేవి, స్వర్ణరాజు జోనల్ కమిషనర్‌ను కలిసి పలు సమస్యలు విన్నవించారు. ఉప్పల్ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న పనులకు నిధులు విడుదల చేయాలని, ప్రధానంగా చేపట్టాల్సిన పలు పనుల విషయంపై చర్చించినట్లు వారు తెలిపారు. పలు డివిజన్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకుని వచ్చారు. దశలవారిగా సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## చిలుకానగర్‌లో సిసి రోడ్డు పనులు : బన్నాల గీత



**ఉప్పల్, డిసెంబరు 31 ప్రభాతవార్త :** చిలుకానగర్ డివిజన్ న్యూరాం నగర్ కాలనీలో రూ.40లక్షల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు పనులను బుధవారం స్థానిక కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిలుకానగర్ డివిజన్‌లో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పనులు చేపడుతున్నామని పనుల విషయంలో అధికారుల పర్యవేక్షణ ఉండాలని సూచించారు. కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎఇ సాయి కిరణ్, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, నేతలు కొండల్‌రెడ్డి, కె.జగన్, మాస శేఖర్, ప్రతాప్‌రెడ్డి, యాదగిరి పోచయ్య, హరీష్ రావు, తాహిర్, పాల్గొన్నారు.

## ప్రజలకు అత్యుత్తమ సేవలు : ఆర్టీఓ కిష్టయ్య



ఆర్టీవో లెక్కల కిష్టయ్యను సన్మానిస్తున్న జాయింట్ కమిషనర్ రమేష్

**మలక్ పేట, డిసెంబరు 31, ప్రభాతవార్త:** ప్రజలకు అత్యుత్తమ సేవలను అందిస్తున్న మని హైదరాబాద్ తూర్పు జోన్, సహాయ కార్యదర్శి, మలక్ పేట ఆర్టీఓ లెక్కల కిష్టయ్య పేర్కొన్నారు. ముసారాంబాగ్ లో కొనసాగుతున్న హైదరాబాద్ తూర్పు జోన్, సహాయ కార్యదర్శి, మలక్ పేట ఆర్టిఏ వారి కార్యాలయం మలక్ పేట బిబ్లాక్ పార్క్ సమీపంలోని ప్రభుత్వ క్వార్టర్స్, బి37 నుండి బి44 నంబర్లకు మార్చబడినట్లు ఆర్టీఓ లెక్కల కిష్టయ్య తెలియజేశారు. జాయింట్ కమీషనర్ రమేష్ తో కలిసి ఆర్టీఓ లెక్కల కిష్టయ్య బి బ్లాక్స్‌లోని నూతన కార్యలయంలో రవాణా శాఖకు సంబంధించిన సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తుదారులు తమ పనుల నిమిత్తం కొత్త కార్యాలయాన్ని సందర్శించాలని కోరారు.

## భవన్స్ వివేకానంద కాలేజీలో యువమహోత్సవ్ ఘనంగా ముగింపు



**నేరెడ్‌మెట్, డిసెంబర్ 31, ప్రభాతవార్త :** విద్యార్థుల సాంస్కృతిక, కళాత్మక, సృజనాత్మక ప్రతిభను వెలికితీసే లక్ష్యంతో భవన్స్ వివేకానంద కాలేజీలో నిర్వహిం చిన రెండు రోజుల సాంస్కృతిక ఉత్సవం యువమహోత్సవ్-2025-26 బుధవారం ఘనంగా ముగిసింది. కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ ఉత్సవాలకు విద్యార్థులు, అధ్యాపకులు, అతిథుల నుంచి విశేష స్పందన లభించింది. భవన్స్ ఆశయాలు, విలువలను ప్రతిబింబించే స్కిట్‌లు, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సినీమార్ఫ్, నృత్యరస, సర్గం సింఫనీ, రూట్స్ రీక్రాఫ్టర్, మాస్టర్ చెఫ్-వెజ్జీ విజన్, యువ సింగ్-ఎ-థాన్, పోస్టర్ డిజైనింగ్, ఇన్స్ట్రుమెంటల్ పెర్ఫార్మెన్స్, మోన నాటకం, ఫోటోగ్రఫీ, క్లాత్ బ్యాగ్ పెయింటింగ్, డ్యూయెట్ ఫోక్ డ్యాన్స్, రచన వంటి పోటీలు ఉత్సాహంగా సాగాయి. విద్యార్థుల కళాఖండాలతో ఏర్పాటు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ సందర్శకులను ఆకట్టుకుంది. అధ్యాపకుల కోసం నిర్వహించిన క్లాత్ బ్యాగ్ పెయింటింగ్ పోటీలో భాషా విభాగం మొదటి స్థానం, గణితం-గణాంకాల విభాగం రెండో స్థానం, కంప్యూటర్ సైన్సెస్ విభాగం మూడో స్థానం సాధించాయి. రెండో రోజు ఫ్యాషన్ షో, గ్రూప్ డ్యాన్స్, రంగోలి, గాన పోటీలు ప్రేక్షకులను అలరించాయి. ముగింపు వేడుకలో అన్ని పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. యువ మహోత్సవ్-2025-26 కళాశాల ప్రాంగణాన్ని ఉత్సవ వాతావరణంతో నింపి, విద్యార్థుల ప్రతిభకు విశాల వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## అభివృద్ధి పనులలో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్



సి.సి.నిర్మాణపు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

**వనస్థలిపురం. డిసెంబరు. 31.ప్రభాతవార్త.** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని వైదేహి నగర్ కాలనీలలో 83,00,000 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన నూతన సీ.సీ రోడ్ల పనులను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ మల్లికార్జున్ గౌడ్, కాలనీ అధ్యక్షులు దామోదర్ రెడ్డి మరియు పార్టీ నాయకులు సంజీవ నాయక్, జిహెచ్ఎంసి సూపర్వైజర్లు శ్రీకాంత్, సంజీవరెడ్డి తదితరులు ఉన్నారు.



హైదరాబాద్ పాతనగరంలోని చార్మినార్ సమీపంలోనున్న చారిత్రక వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా జరిగిన శ్రీవారి ఊరేగింపులో పాల్గొని కోలాట భజనలు చేసిన జిల్లెలగూడ గాయత్రీనగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి, గాయత్రీ, మానసా దేవి ఆలయ మహిళా భక్త బృందం



ఉప్పల్ డివిజన్ విభజన అస్తవ్యస్థంగా చేశారని, మరోసారి విభజన చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఉప్పల్ డివిజన్ విభజనపై నిరసన వ్యక్తం చేస్తున్న ఉప్పల్ అఖిలపక్ష కమిటి నేతలు, కార్యకర్తలు

## మెఘా...ఒమేగా విద్యాసంస్థల క్యాలండర్ ఆవిష్కరణ



క్యాలండర్‌ను ఆవిస్కరిస్తున్న వైస్ చైర్మన్ డా.మాలతి రెడ్డి తదితరులు

**నాచారం డిసెంబర్ 31 ప్రభాతవార్త :**
మెఘా ఒమెగా విద్యాసంస్థల నూతన సంవత్సర క్యాలెండర్, దైరిని ఒమెగా స్కూల్ ఆఫ్ బిజినెస్ లో బుధవారం వైస్ చైర్మన్ డాకిసిరెడ్డి మాలతి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థిని. విద్యార్థులు ఈ నూతన సంవత్సరములో ఉన్నత శిఖరములు అదిరోహించాలని కోరారు. గత 25 సంవత్సరములుగా మీ నమ్మకమును, విశ్వాసమును చూరగొన్న విద్యా సంస్థ భవిష్యత్ లో రెట్టించిన ఉత్సాహములో" మీ అందరి సహకారముతో విద్యార్థుల ఉజ్వల . భవిష్యత్ ను తీర్చి దిద్దటంలో ముందుంటామని దానికి మీ అందరి సహకారం కావాలన్నారు. ఈ కార్యక్రమములో డీన్ రామ్, సురేష్. సంస్థ ముఖ్యులు. డా. సిద్దేశ్వర్, ప్రిన్సిపల్స్, సౌజన్య, శశికళ, పన్యాసక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## హనుమాన్ మందిరం పునర్నిర్మాణం



పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి

**సైదాబాద్, డిసెంబరు 31ప్రభాతవార్త:** సైదాబాద్ మెయిన్ రోడ్డు పక్కన ఉన్న హనుమాన్ మందిరం(మఠం) పునర్నిర్మాణంలో భాగంగా బుధవారం మూల విరాట్టుకు సంప్రోక్షణ, పూజలు నిర్వహించి బంధనం చేశారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం పునర్నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు కలశాన్ని రెడ్డి బస్తీలో ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయానికి తరలించారు. పూజల అనంతరంఅన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, కుర్మగూడ డివిజన్ మాజీ కార్పొరేటర్ కూసూరు సహదేవ్ యాదవ్, ముద్దం శ్రీకాంత్‌రెడ్డి, కడారి రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## డివిజన్ల పెంపుతో మరింత మందికి అవకాశం : సామ సుందర్‌రెడ్డి



జడ్‌సి శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న సామ సుందర్‌రెడ్డి

**సైదాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త:** యాకుత్‌పుర నియోజకవర్గంలోని వార్డుల సంఖ్యను ఏడు నుండి పదికి పెంచిన నేపథ్యంలో యాకుత్‌పుర నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి, ఐఎస్ సదన్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్నలు బుధవారం చార్మినార్ జోనల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం సుందర్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ డివిజన్ల సంఖ్య పెరగడంతో మరింత మందికి కార్పొరేటర్లుగా ఎన్నికయ్యే అవకాశం ఏర్పడిందన్నారు.

## విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీయడానికి కృషి : డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి



అనిబీసెంట్ ఉమెన్స్ కళాశాలలో ఫుడ్ ఫెస్టివల్‌ను ప్రారంభిస్తున్న కళాశాల కార్యదర్శి డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి తదితరులు

**మలక్ పేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త:**
విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి కృషి చేస్తున్నామని అనిబిసెంట్ ఉమెన్స్ కళాశాల కార్యదర్శి డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. దిల్ షుక్ నగర్ అనిబిసెంట్ ఉమెన్స్ కళాశాలలో స్వాద్ ఉత్సవ్ పేరీట నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడంతో విద్యార్థులకు అన్ని అంశాలపై అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన వంటకాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రెసిడెంట్ దయాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రాజవల్లి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలి : శృతి



ముగ్గుల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న బంగారు శృతి, కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్ పేట, డిసెంబర్ 31, ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి పేర్కొన్నారు. అటల్ బిహారి వాజపేయి శత జయంతి ఉత్సవాలలో భాగంగా మహిళా మోర్చ ఆధ్వర్యంలో సలీం నగర్ గణేష్ టెంపుల్ వద్ద ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి, ముసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి తో కలిసి ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముగ్గులు వేయడం మన సంస్కృతి అని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడంతో ప్రజలలో చైతన్యం కలుగుతుందని తెలిపారు. మహిళలను అన్ని రంగాలలో అభివృద్ధి పరచడానికి ప్రధాని మోడీ మహిళలకు రిజర్వేషన్లను కల్పిస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ జిల్లా అధ్యక్షులు నిరంజన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బొక్క మధుసూదన్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు తులసి, నాయకులు సందడి సురేందర్ రెడ్డి, రమేష్ రెడ్డి, గౌర దేవేందర్, కొప్పుల దినేష్, యాదగిరి సురేందర్, భరత్, పండరీనాథ్, జక్క మోహన్ రెడ్డి, గిరిజ, కృష్ణారెడ్డి, తులసి, మంజుల, పరుశురాం, ఉమారాణి, చందు, ప్రభు, సురేష్ పాల్గొన్నారు.